ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వెల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 17 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## 26 శాతం క్షీణించిన వాణిజ్య లోటు

దేశ ఎగుమతులు వరుసగా రెండో నెలా పుంజుకున్నాయి. సోమవారం ప్రభుత్వ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఆగష్టులో దేశ ఎగుమతులు 6.7 శాతం పెరిగి 35.1 బిలియన్ డాలర్ల(రూ. 3.09 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. అంతకుముందు జూలై నెలలో ఇవి 37.24 బిలియన్ డాలర్లు(రూ. 3.28 లక్షల కోట్లు) గా ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దిగుమతులు 10.1 శాతం తగ్గి 61.6 బిలియన్ డాలర్ల(రూ. 5.43 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. దీంతో ఆగస్టులో భారత వాణిజ్య లోటు 26.5 బిలియన్ డాలర్లు(రూ. 2.34 లక్షల కోట్లు)గా ఉందని, అంతకుముందు నెలలో ఇది 27.35 బిలియన్ డాలర్లు(రూ. 2.41 లక్షల కోట్లు)గా నమోదైంది. గతేడాది ఆగష్టులో నమోదైన వాణిజ్య లోటు 35.64 బిలియన్ డాలర్ల(రూ. 3.14 లక్షల కోట్ల)తో పోలిస్తే ఈసారి 25.7 శాతం క్షీణించింది.

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## ప్రధాని మోదీ @ 75

- రిటైర్మెంట్‌పై సోషల్‌మీడియాలో చర్చ
- 75 ఏండ్లు పైబడ్డారనే కారణంతో గతంలో సీనియర్లను తప్పించిన వైనం
- మోదీకి మాత్రం నిబంధన వర్తించదా? అని విపక్షాలు, నెటిజన్ల ప్రశ్నలు

5

# కొత్త డిస్కమ్‌కు గ్రీన్‌సిగ్నల్

- త్వరలోనే అన్ని అనుమతులు ఇస్తామన్న సీఎం
- ఆర్థికపరమైన అంశాలపై అధ్యయనం చేయాలని సూచన
- విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష
- రాజధానిలో అండర్ గ్రౌండ్ కేబుల్
- విద్యుత్ శాఖ అవినీతిమయమైందన్న ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయి



సూర్య హైదరాబాద్

రాష్ట్రంలో మూడో విద్యుత్ పంపిణీ సంస్థ ఏర్పాటుకు సంబంధించి విద్యుత్ అధికారులు రూపొందించిన ప్రణాళికకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే ఆర్థికపరమైన అంశాలపై మరింత అధ్యయనం చేయాలని సూచించారు. ఏయే సంస్థల నుంచి రుణాలు పొందే వీలుంది? ఎంత మేర రుణాలు తీసుకోవచ్చున్న దానిపై నిర్దిష్ట సమాచారం అందించాలని అధికారులకు చెప్పినట్టు తెలిసింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం రాత్రి ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం - మిగతా 2లో




## ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్లానింగ్ ఎలా?

- కమిటీ ముందుంచాల్సిన మార్గదర్శకాలేంటి..ఎవరికి ఏ బాధ్యత అప్పగించాలి?
- కాలేజీల వారీగా డేటా సేకరణ.. విద్యార్థుల ఖాతాల్లోకి వేయడంపై తర్జనభర్జన
- ప్రత్యేక బ్యాంక్ ఖాతా సాధ్యమేనా..ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణపై కసరత్తు

2

## పట్టువిడుపులుంటేనే పరిష్కారం!

- చట్టం, నిబంధనల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకూడదు
- ఉదారంగా వ్యవహరిస్తేనే సమస్యకు శాశ్వత పరిష్కారం
- అమ్మిన వ్యక్తి కూడా అఫిడవిట్ ఇవ్వాలనే నిబంధన రైతుకు ఇబ్బందికరంగా మారే చాన్స్
- మళ్లీ కోర్టు కేసులు, ఇతరత్రా తలనొప్పులకు అవకాశం
- దీనిపై సానుకూలంగా ప్రభుత్వం!
- చుట్టుపక్కల వారిని విచారించి క్రమబద్ధీకరించాక నిబంధనగా చేర్చే యోచన.. ప్రత్యేక మార్గదర్శకాలతో ముందుకు వెళ్లాలంటున్న నిపుణులు



సూర్య హైదరాబాద్

సాదా బైనామా.. తెలంగాణ రైతాంగం పరిష్కారం కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్న భూ సమస్య. దాదాపు 9.84 లక్షల దర ఖాస్తులకు సంబంధించిన 11 లక్షలకు పైగా ఎకరాలకు యాజమాన్య హక్కులు ఇచ్చే ప్రక్రియ. దీని అమలు కోసం ప్రభుత్వం ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. క్షేత్రస్థాయిలో ఈ ప్రక్రియ ఇంకా ప్రారంభం కాకపోయినా, ఈ క్రమబద్ధీకరణ విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న, వ్యవహరించాల్సిన తీరుపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. చట్టం, నిబంధనల పేరుతో రైతులపై కఠినంగా కాకుండా అందరి ఆమోదం మేరకు ఉదారంగా వెళ్లడం ద్వారానే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భూ చట్టాల నిపుణులు చెబుతున్నారు. గతంలో ఉన్న ధరణి చట్టం స్థానంలో భూభారతి చట్టం తెచ్చినప్పుడు సాదా బైనామాల - మిగతా 2లో




## 4 వేల మందికి కొత్తగా భూ పట్టాలు

- రెవెన్యూ, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేయాలి: మంత్రి పొంగులేటి
- "భూభారతి పైలట్ ప్రాజెక్టులో తిరుమలగిరి(సాగర్) మండలంలో 23 వేల ఎకరాల్లో సర్వే చేపట్టాం
- 12 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించాం.

సూర్య హైదరాబాద్

అర శతాబ్దం నుంచి సాగులో ఉన్న 4 వేల మంది రైతులకు కొత్తగా భూమి పట్టాలివ్వనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా తిరుమలగిరి (సాగర్) మండలంలో సాగులో ఉన్న గిరిజనులకు హక్కులు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని భూ సమస్యలపై మంగళవారం - మిగతా 2లో

## యుద్ధం మరింత ఉధృతం



- గాజా సిటీలో భూతల దాడులు షురూ
- ప్రాణభయంతో వేలాది మంది పాలస్తీనీయులు నగరాన్ని వీడుతున్నారు
- గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోందని ఐరాస నివేదికలో వెల్లడైన రోజే ఈ దాడులు ప్రారంభం కావడం గమనార్హం.
- గాజా సిటీ ఆపరేషన్‌లో ప్రధాన దశ ప్రారంభమైందని ఓ ఇజ్రాయెల్ సైనిక అధికారి వెల్లడి

3



## ఉత్తరాఖండ్‌లో మేఘ విస్ఫోటం

- 15 మంది మృతి ..16 మంది గల్లంతు
- ఉత్తరాఖండ్ శీతాకాల రాజధాని డెహ్రాడూన్, పరిసర జిల్లాల్లో సోమవారం మేఘ విస్ఫోటం కారణంగా ఆకస్మిక వరదలు
- జిల్లావ్యాప్తంగా వాణిజ్య సంస్థలు, మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం



# మోసమే కాంగ్రెస్ నైజం

- భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్
- కాంగ్రెస్ పాత రోజులను తిరిగి తెచ్చి పాలనా సామర్థ్యం లేక గత ప్రభుత్వంపై నెపం నెడుతోంది
- పదేళ్లలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం

సూర్య హైదరాబాద్

ప్రజలను మోసగించడమే కాంగ్రెస్ నైజమని, అబద్ధాలతో అధికారంలోకి వచ్చి హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ పాత రోజులను తిరిగి తెచ్చి పాలనా సామర్థ్యం లేక గత ప్రభుత్వంపై నెపం నెడుతోందని విమర్శించారు. పదేళ్లలో చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయామన్నారు. తెలంగాణభవన్‌లో మంగళవారం జరిగిన భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. బీఆర్ఎస్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు, ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిపై ఈ సమావేశంలో కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు పిరికివాళ్లుగా మారారని, కాంగ్రెస్‌కు దమ్ముంటే ఉప ఎన్నికలకు రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి లక్కీలాటరీలో మంత్రి పదవి దక్కించుకొని అహంకారంతో మాట్లాడుతున్నారు..పాలేరులో ఎలా గెలుస్తారో చూద్దాం అని సవాల్ చేశారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రల ను ఎదుర్కొంటున్న బీఆర్ఎస్, తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో బలంగా - మిగతా 2లో

# పట్టువిడుపులుంటేనే పరిష్కారం!




-మొదటిపేజీ తరువాయి

విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు కొత్త అంశాలను చేర్చింది. సమస్య పరిష్కారానికి 2020లో ప్రభుత్వానికి దర ఖాస్తు చేసుకుని ఉండాలని, 12 ఏళ్లుగా భూమి అనుభవంలో ఉండాలని, సమస్య పరిష్కారమయ్యేటప్పుడు ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు కట్టాలని స్పష్టం చేసింది. అయితే ఆ తర్వాత చట్టానికి నిబంధనలు తయారు చేసేటప్పుడు అదనంగా మరికొన్ని నిబంధనలు పెట్టారు. సాదా బైనామా పరిష్కరించి 13 బీ సర్టిఫికెట్ ఇచ్చేటప్పుడు స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు ఎంత ఉంటే అంత ప్రభుత్వానికి చెల్లించాలని, సాదా బైనామాపై విచారణ సందర్భంగా కొన్న వ్యక్తితో పాటు అమ్మిన వ్యక్తి కూడా అఫిడవిట్ ఇవ్వాలనే నిబంధనలు విధించారు.

**ఈ అఫిడవిట్‌తోనే తంటా..**

రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామాలను పరిష్కరించే క్రమంలో చట్టంలోని నిబంధనల మేరకు వెళ్తే సన్న, చిన్నకారు రైతాంగానికి చాలా ఇబ్బందులు వస్తాయని భూచట్టాల నిపుణులు చెపుతున్నారు. గత ప్రభుత్వం దరఖాస్తులు తీసుకుని పరిష్కరించకుండా వెళ్లిపోతే, ఈ ప్రభుత్వం సదరు దరఖాస్తులను పరిష్కరించకపోగా, రైతులను ఇబ్బందుల్లోకి నెట్టిందని, కోర్టుల పాలు చేసిందనే అపప్రద మూటగట్టుకోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి 2007 కంటే ముందు సాదా బైనామాలను పరిష్కరించే సమయంలో అమ్మిన వ్యక్తి సమ్మతి తప్పనిసరి అనే నిబంధన ఉండేది. కానీ దివంగత వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడు ఆ నిబంధనను తీసేశారు. ఎప్పుడో అమ్మిన వ్యక్తి ఇప్పుడు అంగీకరించేందుకు ఇష్టపడక పోవచ్చు కాబట్టి చుట్టుపక్కల రైతులను విచారణ చేసి, లేదంటే గ్రామ పెద్దల స్టేట్‌మెంట్ ఆధారంగా కూడా క్రమబద్ధీకరించేందుకు వెసులుబాటు కల్పించారు. దీనికి తోడు పహాణీలోని సాగుదారు కాలమ్‌లో ఉన్న కొన్న వ్యక్తి పేరును ఆధారంగా పరిగణనలోకి తీసుకునేవారు. 2009%-%16 వరకు ఇదే పద్ధతిలో సాదా బైనామాలు క్లియర్ చేశారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు కొన్న వారితో పాటు అమ్మిన వ్యక్తి కూడా అఫిడవిట్ ఇవ్వాలంటే సమస్యను సృష్టించడమేనంటూ, ఆ నిబంధనను తొలగించాలనే డిమాండ్ వినిపిస్తోంది. అయితే ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగానే ఉన్నట్టు రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. అవసరమైతే రైతుల నుంచి రాతపూర్వక అభ్యంతరాలు తీసుకోవడంతో పాటు చుట్టు పక్కల రైతులను విచారించాలనేది నిబంధనగా చేర్చాలనే యోచనలో ఉన్నట్టు సమాచారం.

**ఆ దరఖాస్తుల సంగతేంటి?**

సాదా బైనామాల పరిష్కారానికి 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 వరకు దరఖాస్తులు స్వీకరించారు. 9.84 లక్షల దరఖాస్తులు రాగా కొన్నింటిని అప్పట్లోనే పరిష్కరించినట్టు తెలుస్తోంది. అప్పట్లో వచ్చిన ధరణి చట్టంలో సాదా బైనామాల పరిష్కార అంశం లేనప్పటికీ ఆన్‌లైన్‌లో వచ్చిన దాదాపు 4 లక్షల దరఖాస్తులపై అప్పుడే నిర్ణయం తీసుకున్నారని, అందులో ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులను తిరస్కరించారని తెలుస్తోంది. అయితే కొత్తగా వచ్చిన భూ భారతి చట్టంలో సాదా బైనామాల పరిష్కారం కోసం 2020లో దరఖాస్తు చేసి ఉండాలని మాత్రమే ఉంది కానీ, అప్పట్లో తిరస్కారానికి గురైతే మళ్లీ పరిశీలించకూడదని లేదు. ఈ చట్టం నిబంధనల్లోనూ దరఖాస్తుల తిరస్కరణ, ఆమోదం గురించిన ప్రస్తావన లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్దేశించిన సమయం మధ్యలో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిశీలించి పరిష్కరించాల్సిందేనని నిపుణులు చెపుతున్నారు. అన్నింటి కంటే ముఖ్యంగా చట్టం, నిబంధనలపైనే ఆధారపడకుంగా సమ్యలన్నింటికీ పరిష్కార మార్గం చూపిస్తూ ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించుకుని ముందుకెళ్లాలని సూచిస్తున్నారు. సాదా బైనామాలను ఉదారంగా పరిష్కరించకపోతే మరోమారు పరిష్కారానికి అవకాశం లేదు కాబట్టి రైతులు నష్టపోతారని, మళ్లీ సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి ఉంటుందని వారు చెపుతున్నారు. చెక్‌లిస్టు, ఎంక్వైరీ ఫార్మాట్, ప్రాసెస్ విషయంలో ప్రత్యేక మార్గదర్శకాలు ఇవ్వాలని అంటున్నారు.

**ఉదారంగా వెళ్లడమే మేలు**

సాదా బైనామా అనేది తెలంగాణలో పెద్ద భూసమస్య. 1989 నుంచి నలుగుతున్న సమస్య. అది కూడా చిన్న, సన్నకారు రైతులకు సంబంధించింది. కొన్న మాట వాస్తవమా?.. కాదా?, సాగులో ఉన్నారా?.. లేదా? అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకుని మిగిలిన అంశాల్లో పట్టుదలకు పోకుండా ప్రభుత్వం కొంత ఉదారంగా వ్యవహరించాలి. అదే సమయంలో అవకతవకలు జరగకుండా కూడా జాగ్రత్త తీసుకోవాలి.

భూమి సునీల్, భూచట్టాల నిపుణుడు

సాదాబైనామా క్లియరెన్స్ కోసం ఏముండాలంటే...!

భూమి రైతు ఆదీనంలో కొనసాగుతుండాలి

12 సంవత్సరాలుగా సదరు వ్యక్తి అనుభవంలో ఉండాలి

కొనుగోలు చేసినట్టుగా పత్రం లేదా పహాణీలోని సాగుదారు కాలమ్‌లో పేరు ఉండాలి.

**సాదా బైనామా.. కథా కమామిషు**

తెలంగాణ రైతాంగానికి సుపరిచితమైన ఈ సాదా బైనామాల వెనుక సుదీర్ఘ చరిత్ర ఉంది. నిజాం రాజ్యం నుంచి నిన్న మొన్నటి వరకు కూడా రాష్ట్ర రైతాంగం కేవలం తెల్ల కాగితాలపై రాసుకోవడంతో పాటు నోటి మాటలతో వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు జరిపింది. వీటినే సాదా బైనామాలంటున్నారు. నిరక్షరాస్యతతో పాటు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కావాలంటే ప్రభుత్వానికి ఫీజు చెల్లించాల్సి వస్తుందనే కారణంతో కొందరు రైతులు ఈ ప్రక్రియ ద్వారా భూముల యాజమాన్య హక్కును మార్చుకునే వారు. కానీ కొన్ని వ్యక్తికి అధికారికంగా ఎలాంటి హక్కులు వచ్చేవి కావు. తెలంగాణ (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్)లో తొలిసారిగా 1989లో సాదా బైనామాలను క్రమబద్ధీకరించే ప్రక్రియ మొదలైంది. ఆ తర్వాత 1996, 97.. ఇలా ఇప్పటికి 13 సార్లు ఉచితంగా ఈ తరహా భూములను క్రమబద్ధీకరించారు. ఇక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2016, 2017లో కూడా క్రమబద్ధీకరణ జరిగింది. చివరిసారిగా 2020లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు. ఇప్పుడు ఈ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియనే జరుగుతోంది. అయితే గతానికి భిన్నంగా ఈసారి ప్రభుత్వానికి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలనే నిబంధన విధించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్లానింగ్ ఎలా?

హైదరాబాద్

ఫీజు రీయింబర్స్‌మెంట్ హేతుబద్ధీకరణపై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది. ఈ దిశగా ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. సంక్షేమ, విద్యాశాఖ అధికారులతోపాటు కాలేజీ యాజమాన్య ప్రతినిధులను ఇందులో చేర్చాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హేతుబద్ధీకరణపై దృష్టి పెట్టారు. విద్యాశాఖ అధికారులతో ఆయన సంప్రదింపులు చేపట్టారు. రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్ల మేర పేరుకుపోయాయి. ఇక నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కొత్త మార్గదర్శకాలు ఉండాలని ప్రభుత్వం భావిస్తోంది.

**డేటా సేకరణ**

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సమగ్ర సమాచారం సేకరించాలని ముఖ్యమంత్రి కార్యా లయం విద్య, సంక్షేమ శాఖలను ఆదేశించింది. దీంతో పాటే కాలేజీల నాణ్యత ప్రమాణాలపైనా నివేదిక కోరుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందే కాలేజీల్లో హాజరు శాతం ఎలా ఉంది? కొన్నేళ్లుగా ఆయా కాలేజీల్లో ఫలితాలు ఎలా ఉన్నాయి? ఎంతమంది ఉద్యోగాలు పొందారు? ఆ కాలేజీలు ఎన్నిసార్లు జాతీయ, అంతర్జాతీయ ర్యాంకులు పొందాయి? ఇలాంటి అనేక వివరాలను ప్రభుత్వం కోరినట్టు తెలిసింది. నాణ్యత లేని కాలేజీలను దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకాలు రూపొందించే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. కాలేజీలో కనీస స్థాయి ప్రమాణాలు, విద్యార్థుల హాజరు, ఉద్యోగ అవకాశాలను కొలమానంగా తీసుకునే వీలుంది. దీంతో పాటు యూజీసీ, ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ఫ్యాకల్టీ, లేబొరేటరీలు ఉన్న కాలేజీలకు మాత్రమే ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తిస్తుందనే నిబంధన తీసుకొచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం.

**నేరుగా ఇస్తే సమస్యలేంటి?**

విద్యార్థికి వారి బ్యాంకు ఖాతాలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తే వచ్చే సమస్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారుల ద్వారా వాకబు చేసినట్టు తెలిసింది. దీనిపై విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రుల నుంచి వ్యతిరేకత వస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ రావడం ఆలస్యమైతే, కాలేజీల నుంచి విద్యార్థులకు ఒత్తిడి పెరుగుతుందనే భావన విద్యార్థి వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. ఖాతాల్లో డబ్బులు వేసినా, అవి వాడుకుంటే సమస్యలు వస్తాయనే ఆలోచన కొంతమంది అధికారులు వ్యక్తం చేస్తున్నారు. కాలేజీ యాజ మాన్యాలు మాత్రం ప్రత్యేక బ్యాంకు ఖాతా పెట్టాలని, ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని, కాలేజీ నిర్వహణ వ్యయాన్ని ఈ ఖాతాలో ఉంచాలన్న ప్రతిపాదన తీసుకొచ్చాయి. దీనికి బ్యాంకులు ఏమేర ముందుకొస్తాయనేది ఉన్నతాధికారులు పరిశీలించే పనిలో ఉన్నారు.

# యూరియా కొరత తీర్చండి

దిల్లీ



తెలంగాణలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, ఇప్పటివరకు ఏర్పడిన 2 లక్షల టన్నుల కొరతను ఈనెలలో భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎరువులు, రసాయనాలశాఖ సహాయమంత్రి అనుప్రియపటేల్‌ను కోరారు. రబీ సీజన్‌లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం దిల్లీలో ముగ్గురు కేంద్ర మంత్రులను తుమ్మల కలిశారు. అనుప్రియపటేల్‌తో యూరియా సరఫరాపై చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ కారణాల వల్లనే యూరియా సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయని, వీలైనంత త్వరగా తెలంగాణకు అవసరమైన సరకు సరఫరా చేస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. కేంద్ర ఉక్కుశాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామితో సమావేశమై బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ గురించి చర్చించారు. విభజన చట్ట ప్రకారం ఖమ్మం జిల్లా బయ్యారంలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సి ఉన్నందున ఆ హామీ నెరవేర్చాలన్నారు. ఈ అంశంపై త్వరలోనే సమావేశమవుదామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత గురించి వివరించారు. "భద్రాచలం వచ్చే భక్తులతో పాటు, సింగరేణి బొగ్గుక్షేత్రాలు, మణుగూరు భారజల యూనిట్‌లకు ఎయిర్‌పోర్ట్ అవసరం. దీనికి అనువైన స్థలం కేటాయించి, సహకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి, తన ముందే అధికారులతో మాట్లాడారని తుమ్మల తెలిపారు.

**కేంద్ర ప్రాయోజిత పథకాలను మార్చుకొనే స్వేచ్ఛ రాష్ట్రాలకు కల్పించాలి**

రబీ సాగు ముందస్తు ప్రణాళిక తయారీకోసం ఏర్పాటుచేసిన రాష్ట్రాల మంత్రుల సమావేశంలో తుమ్మల మాట్లాడారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను రాష్ట్రాల అవసరాలకు తగ్గట్టు మార్చుకొనే స్వేచ్ఛ కల్పించాలని కేంద్రానికి విన్నవించారు. యూరియా వంటి ఎరువుల ధరలు పెంచొద్దని కోరారు. సమతుల పోషకాల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. విత్తన చట్టాన్ని ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు పునఃసమీక్షించి నాసిరకం విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకొనేలా చూడాలని కోరారు.

## కొత్త డిస్కమ్‌కు గ్రీన్‌సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, జెన్‌కో ఎండీ హరీశ్‌రావు, సింగరేణి సీఎండీ బలరాం, డిస్కమ్‌ల సీఎండీలు ముషారఫ్, వరుణ్‌రెడ్డి, రెడ్‌కో చైర్మన్ శరత్ తదితరులు పాల్గొన్నారు.

**ఉచితాలన్నీ కొత్త డిస్కమ్ పరిధిలోకి..:**

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాలన్నీ కొత్త డిస్కమ్ పరిధి పర్యవేక్షణలోకి తేవాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో వ్యవసాయం, ఎత్తిపోతల పథకాలు, గ్రామీణ మంచినీటి సరఫరా, జీహెచ్ఎంసీ పరిధిలోని తాగునీటి సరఫరాను కొత్త డిస్కమ్ పరిధిలోకి తెచ్చేందుకు వీలుగా రూపొందించిన ప్రణాళికను సీఎంకు అధికారులు వివరించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రెండు డిస్కమ్‌లు కమర్షియల్ ఆపరేషన్ విధులు నిర్వర్తిస్తాయని, కొత్త డిస్కమ్ ప్రభుత్వ పథకాలను పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఈ డిస్కమ్‌కు కావాల్సిన మానవ వనరులను రెండు డిస్కమ్‌ల పరిధి నుంచి తాత్కాలికంగా ఏర్పాటు చేయవచ్చని, కొంతమందిని తాత్కాలికంగా నియమించుకోవాల్సి ఉంటుందని చెప్పారు.

దీంతో డిస్కమ్ ఏర్పాటుకు కావాల్సిన నిధుల సమీకరణపై ప్రభుత్వం చర్చించాల్సి ఉందని, కేబినెట్ ఆమోదం తర్వాత దీనిపై స్పష్టత ఇస్తామని సీఎం అన్నట్టు తెలిసింది. వీలైనంత త్వరగా కొత్త డిస్కమ్ ఏర్పాటుకు అవసరమైన అన్ని అనుమతులు ఇస్తామని అన్నట్టు అధికార వర్గాలు తెలిపాయి.

**రాజధానిలో అండర్ గ్రౌండ్ కేబుల్**

రాష్ట్ర రాజధానితో పాటు, పరిసర జిల్లాల్లో విద్యుత్ అవసరాలు పెరుగుతున్న వైనాన్ని అధికారులు సీఎంకు వివరించారు. భవిష్యత్తులో స్మార్ట్ టెక్నాలజీతో నడిచే ట్రాన్స్‌ఫార్మర్లు, కేబులింగ్ వ్యవస్థ అవసరాన్ని తెలియజేశారు. ఇతర దేశాల్లో అండర్ గ్రౌండ్ కేబుల్ విధానం అమలులో ఉందంటూ.. దీన్ని రాజధానిలోనూ తీసుకొచ్చేందుకు రూపొందించిన సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. ఎక్కువ స్థలం ఆక్రమించకుండా సబ్ స్టేషన్ల ఏర్పాటు విధానాన్ని ఇందులో ప్రస్తావించారు. ఆన్‌లైన్ విధానంలో సబ్ స్టేషన్లు, ఆధునిక టెక్నాలజీ ద్వారా వాటి పనితీరును గుర్తించే వ్యవస్థ గురించి వివరించారు. సబ్ స్టేషన్ సామర్థ్యానికి మించి విద్యుత్ కనెక్షన్లు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ అంతరాయాలను అదుపు చేయాలని సీఎం ఆదేశించారు.

అవినీతిపై ఓ కన్నేయండి

విద్యుత్ శాఖ అవినీతిమయమైందన్న ఆరోపణలు సర్వత్రా విన్పిస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నట్టు తెలిసింది. తాజాగా ఓ అధికారి ఏసీబీకి చిక్కడంపై ఆయన ఆరా తీశారు. విద్యుత్ సంస్థల్లో కీలకమైన అధికారులపైనా ఆరోపణలున్నాయని, ఆదాయానికి మించి ఆస్తులున్నట్టు ఏసీబీ అధికారులు తమ దృష్టికి తెచ్చినట్టు ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శితో సీఎం అన్నట్టు తెలిసింది. ఏసీబీతో సమన్వయం చేసుకుని, అక్రమ ఆస్తులున్న వారి జాబితాను రూపొందించాలని ఆయన సూచించినట్లు సమాచారం. జెన్‌కోలో ఓ డైరెక్టర్ స్థాయి అధికారి అవినీతి వ్యవహారంపై సీఎం ప్రత్యేకంగా ఆరా తీసినట్టు తెలిసింది.

## మోసమే కాంగ్రెస్ నైజం

-మొదటిపేజీ తరువాయి

నిలబడుతుందని, కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

**రాజ్యాంగంపై బీజేపీకి గౌరవం లేదు**

వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను తమ పార్టీ స్వాగతించడాన్ని విమర్శిస్తున్న బీజేపీ నేతలకు భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు పట్ల ఏ మాత్రం గౌరవం లేదని కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం కేటీఆర్ ఒక ప్రకటన విడుదల చేశారు. పాక్ ప్రేరేపిత ఉగ్రదాడిలో చిందిన 26 మంది అమాయకుల నెత్తురు తడి ఇంకా ఆరకముందే ఆ దేశంతో క్రికెట్ ఆడేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒప్పుకోవడం ఆ పార్టీ నకిలీ జాతీయవాదం, కపట దేశభక్తికి తిరుగులేని సాక్ష్యంగా పేర్కొన్నారు. హైదరాబాద్ నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి దేహాలను మూడు రోజులైనా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉందని కేటీఆర్ విమర్శించారు.

## 4 వేల మందికి కొత్తగా భూ పట్టాలు

-మొదటిపేజీ తరువాయి

సచివాలయంలో అటవీశాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యేలు జైవీర్‌రెడ్డి, బాలూనాయక్, రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్, పీసీసీఎఫ్ సి.సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "భూభారతి పైలట్ ప్రాజెక్టులో తిరుమలగిరి(సాగర్) మండలంలో 23 వేల ఎకరాల్లో సర్వే చేపట్టాం. 12 వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించాం. దీనిలో 8 వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయి. 4 వేల ఎకరాలకు పాసుపుస్తకాలు ఉన్నాయి. మిగిలిన 4 వేల ఎకరాలకు కొత్తగా పాసుపుస్తకాలు ఇవ్వాల్సి ఉంది. 3,069 మంది పేరుతో 2,936 ఎకరాలకు బోగస్ పాసుపుస్తకాలు ఉన్నట్లు గుర్తించి రద్దు చేశాం. వీటికి రైతుభరోసా, రైతు బీమా కూడా రద్దు చేశాం. 7 వేల ఎకరాల అటవీ భూమి గుర్తించాం. పేద ప్రజలు సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో రెవెన్యూ, అటవీ శాఖలు మానవీయ కోణంలో ఆలోచన చేయాలి" అని మంత్రి ఆదేశించారు.

## నేడు పరేడ్‌గ్రౌండ్స్‌లో 'హైదరాబాద్ లిబరేషన్ డే'



హైదరాబాద్

సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో బుధవారం 'హైదరాబాద్ లిబరేషన్ డే'జరగనుంది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 8.55 గంటలకు పరేడ్ గ్రౌండ్‌కు ఆయన చేరుకుంటారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో భాగంగా ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. సీఆర్‌పీఎఫ్, ఇతర బలగాలు నిర్వహించే పరేడ్‌ను వీక్షిస్తారు. పారామిలటరీ దళాల ప్రత్యేక పరేడ్ కూడా ఉంటుంది. తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక (పూర్వ హైదరాబాద్ స్టేట్)లకు చెందిన సాంస్కృతిక బృందాల ప్రదర్శన, థీమ్ ఆధారిత బ్యాలె, దేశభక్తితో కూడిన ప్రదర్శనలు ఉంటాయి. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి రాజ్‌నాథ్‌సింగ్ ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు గజేంద్ర చౌహాన్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొంటారు. ఈ కార్యక్రమం పూర్తయ్యాక జూబ్లీ బస్టాండ్‌కు సమీపంలోని కంటోన్మెంట్ పార్క్‌లో ఏర్పాటు చేసిన భారతరత్న, మాజీ ప్రధాని ఏబీ వాజ్‌పేయి విగ్రహాన్ని రాజ్‌నాథ్‌సింగ్ ఆవిష్కరి స్తారు. అనంతరం బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ఢిల్లీకి వెళతారు. హైదరాబాద్ లిబరేషన్‌డేను పురస్కరించుకొని ఉదయం 6.30 గంటలకు అసెంబ్లీ వద్దనున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు అంజలి ఘటిస్తారు. ఆ తర్వాత పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు.

# యుద్ధం మరింత ఉద్ధృతం

ఇంటర్నెట్ డెస్క్

గాజా నగరంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తతంగా మారాయి. కొన్ని రోజులుగా వైమానిక దాడులతో విరుచుకుపడుతున్న ఇజ్రాయెల్ బలగాలు నేరుగా ఆ ప్రాంతంలో అడుగుపెట్టాయి. భూతల దాడులు ప్రారంభించాయి. ప్రాణభయంతో వేలాది మంది పాలస్తీనీయులు నగరాన్ని వీడుతున్నారు. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడుతోందని ఐరాస నివేదికలో వెల్లడైన రోజే ఈ దాడులు ప్రారంభం కావడం గమనార్హం. మరోవైపు.. గాజా నగరవ్యాప్తంగా తాజాగా జరిగిన దాడుల్లో 34 మంది ప్రాణాలు కోల్పోయారు. గాజా సిటీ ఆపరేషన్‌లో ప్రధాన దశ ప్రారంభమైందని ఓ ఇజ్రాయెల్ సైనిక అధికారి వెల్లడించారు. శివారు ప్రాంతాల నుంచి నగరం నడిబొడ్డు దిశగా బలగాలు కదులుతున్నాయని తెలిపారు. ఈ నగరంలో దాదాపు రెండు వేల నుంచి మూడు వేలమంది హమాస్ ఉగ్రవాదులు ఉన్నట్లు అంచనా వేశారు. అదేవిధంగా అనేక రహస్య సొరంగాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఐడీఎఫ్ ఆపరేషన్ కు ముందు గాజా సిటీలో దాదాపు 10 లక్షల మందికి పైగా పాలస్తీనా వాసులు నివాసం ఉండేవారు. ఇజ్రాయెల్ సైన్యం వివరాల ప్రకారం ఇప్పటివరకు 3.5 లక్షల మంది నగరం విడిచి వెళ్లారు. ఐరాస అంచనాల ప్రకారం గత నెలలో 2.20 లక్షలమందికి పైగా పాలస్తీనియన్లు ఉత్తర గాజా నుంచి తరలివెళ్లారు.



**గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం.. ఐరాస నివేదిక**

హమాస్ నెట్‌వర్క్ ధ్వంసమే లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ సేనలు.. గాజా సిటీలో భూతల దాడులు ఎన్నిరోజులు కొనసాగుతాయో స్పష్టత ఇవ్వలేదు. దీనికి నెలలు పట్టొచ్చని స్థానిక మీడియా అంచనా వేసింది. ఈ ఆపరేషన్‌ను నిలిపేయాలంటూ హమాస్ చెరలో ఇంకా బందీలుగా ఉన్నవారి కుటుంబాలు ప్రధాని నెతన్యాహు (%దీవఅయిఖఎఱఅ చీమ్ఖఅఖుష్ట్రబ%) నివాసం ఎదుట నిరసనలు చేపట్టాయి. దాదాపు 20 మంది బందీలు సజీవంగా ఉన్నట్లు ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. పాలస్తీనా ఖైదీల విడుదల, శాశ్వత కాల్పుల విరమణ, గాజా నుంచి బలగాల ఉపసంహరణకు అంగీకరిస్తేనే.. మిగిలిన బందీలను విడుదల చేస్తామని హమాస్ చెబుతోంది.

# ఉత్తరాఖండ్‌లో మేఘ విస్ఫోటం

డెహ్రాడూన్

ఉత్తరాఖండ్ శీతాకాల రాజధాని డెహ్రాడూన్, పరిసర జిల్లాల్లో సోమవారం మేఘ విస్ఫోటం కారణంగా ఆకస్మిక వరదలు ముంచెత్తి 15 మంది మరణించగా మరో 16 మంది గల్లంతయ్యారు. భారీ వర్షాల కారణంగా పెద్ద ఎత్తున విధ్వంసం సంభవించింది. సహస్త్రధారలో మంగళవారం వచ్చిన ఆకస్మిక వరదలకు హోటళ్లు, దుకాణాలు, ఇళ్లు కొట్టుకుపోయాయి. జిల్లావ్యాప్తంగా వాణిజ్య సంస్థలు, మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం జరిగింది. వరద ప్రవాహంలో పలువురు కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని మాల్‌దేవత, ముస్సోరీ నుంచి కూడా ఆస్తి నష్టానికి సంబంధించిన సమాచారం అందుతున్నట్లు విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ తెలిపారు. ఉత్తరాఖండ్‌లోని వివిధ ప్రాంతాలలో సోమవారం అర్ధరాత్రి నుంచి కురిసిన భారీ వర్షానికి రోడ్లు, ఇళ్లు, దుకాణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఓ వంతెన కొట్టుకుపోయిందని ఆయన చెప్పారు. అనేక చోట్ల కొండచరియలు విరిగిపడినట్లు ఆయన తెలిపారు. బాధిత ప్రాంతాలలో సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. 300 నుంచి 400



మంది ని సురక్షిత ప్రాంతాలకు తరలించామని పేర్కొన్నారు. టంకేశ్వర్‌లోని భగత్ సింగ్ కాలనీలో వరదల్లో నలుగురు వ్యక్తులు కొట్టుకుపోగా ముస్సోరీలో ఝరీపానీ టోల్ ప్లాజాపై కొండచరియ విరిగిపడి

## సానుకూలంగా వాణిజ్య చర్చలు.. భారత్, అమెరికా వెల్లడి

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన 50 శాతం సుంకాలు అమలులోకి వచ్చిన తర్వాత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై మొదటిసారి భారత్–అమెరికా మధ్య మంగళవారం చర్చలు జరిగాయి. వీటిని ఉభయపక్షాలు 'సానుకూలం'గా అభివర్ణించాయి. ద్వైపాక్షిక వాణిజ్య చర్చల కోసం తీసుకోవలసిన తదుపరి చర్యల గురించి అమెరికా వాణిజ్య సహాయ ప్రతినిధి బ్రెండన్ భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్‌తో సానుకూల చర్చలు జరిపారని అమెరికా ఎంబసీ అధికార ప్రతినిధి తెలిపారు. కొద్దిసేపటి తర్వాత భారత వాణిజ్య, పరిశ్రమల శాఖ మరో ప్రకటన కూడా ఇదే విధంగా స్పందిస్తూ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు తీసుకోవలసి చర్యలను వేగవంతం చేయాలని ఉభయ దేశాలు నిర్ణయించాయని తెలిపింది.

## దూరమైన నేతలు..ఇక దూరమే

విజయవాడ

సీపీ అధినేత వైఎస్ జగన్ ఇక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండే నేతలను దూరం పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. వైసీపీ ఆంధ్రప్రదేశ్ లో ఓటమి పాలయి పదిహేను నెలలు గడుస్తున్నా ఇంకా చాలా మంది నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. వీరందరి పేర్లను పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి తెప్పించుకున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ యాక్టివ్ గాఉన్న నేతలు ఎవరు? దూరంగా వ్యవహరిస్తున్న నేతలు ఎవరన్న దానిపై జాబితా జగన్ కు చేరినట్లు తెలిసింది. దాదాపు వంద మందికిపైగానే నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని తెలిసి జగన్ పార్టీ ముఖ్య నేతల ముందు ఇటీవల అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం వారందరికీ తాను చెప్పినట్లుగా చెప్పాలని, దూరంగా ఉండదలచుకుంటే నిక్షేపంగా పార్టీ నుంచి వెళ్లిపోవచ్చన్న సందేశం పంపాలని నేతలకు చెప్పాలని జగన్ సూచించారట. ఈ బాధ్యతను సజ్జల రామకృష్ణారెడ్డికి అప్పగించినట్లు పార్టీ లో చర్చ జరుగుతుంది. పార్టీ కష్టకాలంలో దూరంగా ఉండే వారిని తనతో పాటు కార్యకర్తలు కూడా మరోసారి దగ్గరకు తీయరని జగన్ కటువుగానే చెప్పినట్లు తెలిసింది.

# ప్రధాని మోదీ @ 75

న్యూఢిల్లీ



ప్రధాని నరేంద్రమోదీ బుధవారం 75వ పుట్టినరోజును జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో అనధికారికంగా అమలవుతున్న '75 ఏండ్లకు రిటైర్మెంట్' నిబంధనపై మరోసారి చర్చ జరుగుతున్నది. తన చిరకాల మిత్రుడు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) అధినేత మోహన్ భాగవత్ గత జూలైలో చేసిన వ్యాఖ్యలతోనే మోదీ వయసుపై చర్చ మొదలైంది. నాగపూర్‌లో జరిగిన ఓ పుస్తకావిష్కరణ సభలో భాగవత్ మాట్లాడుతూ హిందూత్వ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే మాటలను ఉటంకిస్తూ 75 ఏళ్లు వచ్చిన తర్వాత ఎవరైనా సరే అక్కడితో నడక ఆపేసి ఇతరులకు దారి ఇవ్వాలి. ఆ వయసులో ఎవరైనా శాలువా కప్పి సన్మానిస్తే ఇక పక్కకు తప్పుకోండి అని సూచించినట్లుగా భావించాలి అన్నారు. ఈ వ్యాఖ్యలు భాగవత్, మోదీ ఇద్దరూ మరో రెండు నెలల్లో 75వ సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా రావడం విశేషం. సెప్టెంబర్ 11న భాగవత్ జన్మదినం కాగా సెప్టెంబర్ 17న మోదీ జన్మదినం. భాగవత్ చేసిన ఈ వ్యాఖ్యలు మోదీని ఉద్దేశించే చేసినట్లు పలువురు భావించారు. గతంలో 75వ సంవత్సరంలోకి ప్రవేశించిన పార్టీ సీనియర్ నేతలను వయో పరిమితి పేరుతో క్రియాశీల రాజకీయాల నుంచి పక్కకు తప్పించి ప్రయోజనం పొందిన నరేంద్ర మోదీ ఇప్పుడు అదే ప్రమాణాలను పాటిస్తారా అన్న ప్రశ్న ప్రతిపక్షాలనే కాక సామాన్య ప్రజలను సైతం వేధిస్తోంది. బీజేపీ లిఖితపూర్వకంగా అమలులోకి తెచ్చిన ఈ అనధికార నిబంధన కారణంగా 2013లో పార్టీ సీనియర్ నాయకుడు ఎల్‌కే అద్వానీ అస్త్ర సన్యాసం చేయవలసి వచ్చింది. అప్పుడు ఇదే మోహన్ భాగవత్ 2009 ఎన్నికలు మీ చివరి అవకాశమని అద్వానీకి చెప్పడంతో ఆ తర్వాత నుంచి అద్వానీకి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లభించలేదని ప్రముఖ జర్నలిస్టు, నరేంద్ర మోదీ: ది మ్యాన్, ది టైమ్స్ అనే పుస్తక రచయిత నీలాంజన్ ముఖోపాధ్యాయ ఫ్రంట్‌లైన్ పత్రికలో రాశారు. ఈ అనధికార నిబంధనే మోదీని బీజేపీ ప్రధాని అభ్యర్థిగా చాటేందుకు మార్గాన్ని సుగమం చేసి 2014 విజయంతో అధికారంలో కూర్చోపెట్టింది.

**ఏమిటీ ద్వంద్వ నీతి : విపక్షాలు**

ఆనాడు భాగవత్ చేసిన వ్యాఖ్యలను మోదీ మరచిపోయినా ప్రతిపక్షాలు మాత్రం మరచిపోలేదు. మోదీకి 75 ఏళ్లు పూర్తి అవుతున్నాయి. ఇక ఆయన ఎప్పుడు తప్పుకుంటారు? అసలు తప్పుకుంటారా, లేదా? ఇతరులందరినీ పక్కకు తప్పించిన మోదీకి తన పదవి ఎక్కడ పోతుందో అన్న ఆందోళన తప్ప దేశం ఏమై పోయినా పట్టలేదు అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. 75 ఏళ్ల వయసు దాటిన సీనియర్ నాయకులు క్రియాశీల రాజకీయాల నుంచి తప్పించడానికి బీజేపీ ఏర్పాటు చేసిన మార్గదర్శక్ మండల్‌ని కాంగ్రెస్‌కు చెందిన మరో సీనియర్ నాయకుడు అభిషేక్ మనూ సింఘ్వీ గుర్తు చేస్తూ మనం పాటించని నీతిని ఇతరులకు బోధించడం మహా పాపం అని వ్యాఖ్యానించారు.

**ఆ నిబంధనే లేదు : బీజేపీ**

పదవీ విరమణ వయసును తాము విధించామన్న ప్రతిపక్షాల వాదనను బీజేపీ తోసిపుచ్చింది. మోదీ రాజీనామా చేస్తారన్న చర్చను నిరాధార వదంతులుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొట్టివేశారు. పింగ్లే మాటలను గుర్తు చేస్తూ తాను చేసిన వ్యాఖ్యలు నేరుగా ప్రధాని మోదీకే తాకడంతో భాగవత్ ఇటీవల వివరణ ఇచ్చుకోవలసి వచ్చింది. నా రిటైర్మెంట్ గురించి కాని మరెవరో రిటైర్మెంట్ గురించి కాని నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు అంటూ వివరణ ఇచ్చారు.

## మార్కెట్లోకి రాయల్ స్టాగ్ బారెల్ సెలక్ట్ ప్రీమియర్ విస్కీ

విజయవాడ




పెర్నాడ్ రికార్డ్ ఇండియా తమ కొత్త ఉత్పత్తి రాయల్ స్టాగ్ బారెల్ సెలక్ట్ ప్రీమియర్ విస్కీ ప్రారంభోత్సవాన్ని ప్రకటిస్తోంది. ప్రతి సిప్ లో విలక్షణత, స్ట్రాంగ్ రుచిని కోరుకునే కొంతమంది కోసం రూపొందించబడిన ఈ కొత్త వ్యక్తీకరణ అనేది బ్రాండ్ శ్రేష్టత కోసం చేస్తున్న నిరంతర ప్రయత్నం, భారతదేశపు విస్కీలో ఆవిష్కరణకు బ్రాండ్ నిబద్ధతకు ఒక రుజువుగా నిలిచింది. కొత్త ఉత్పత్తి పొడవు, నాజూకైన బాటిల్లో లభిస్తోంది. ఇది శ్రేణిలోనే మొదటిసారి ప్రీమియం క్లియర్–ఆన్–క్లియర్ లేబుల్ తో కలపబడిన సొగసుదనం వెల్లడిస్తుంది. మాస్టర్ బ్లెండర్ కెవిన్ బామ్ ఫోర్త్ తో మద్దతు చేయబడిన, కొత్త విస్కీ నైపుణ్యం, ప్రామాణికతను సూచిస్తోంది. ట్రిపుల్ సెలక్ట్ ప్రామిస్ యొక్క హామీతో రూపొందించబడిన, రాయల్ స్టాగ్ బారెల్ సెలక్ట్ ప్రీమియర్ విస్కీ మూడు ఉన్నతమైన ఉత్పత్తి గుణాలను కలిపింది. సెలక్ట్ ఇండియన్ గ్రెయిన్ స్పిరిట్స్, సెలక్ట్అమెరికన్ ఓక్ బారెల్స్ లో పరిణితి చెందిన సెలక్ట్ స్కాచ్ మాల్ట్స్.. ఫలితంగా నైపుణ్యం, నాణ్యతల ఉన్నతమైన ప్రమాణాలను సూచించే ద్రవం.. నాణ్యతను గ్రహించే కేవలం కొంతమంది కోసం సాటిలేని మిశ్రమం సృష్టించడానికి బ్రాండ్ వారి నిబద్ధతకు రుజువుగా నిలుస్తుంది.

## సీగ్రమ్ రాయల్ స్టాగ్ కొత్తబ్రాండ్ అంబాసిడర్లుగా సిద్ధార్థ మల్హోత్ర, బాద్షా, నాగ చైతన్య, పాయల్ధరే





విజయవాడ

సీగ్రమ్ రాయల్ స్టాగ్, తమ శ్రేణిలో లైట్ హౌస్ బ్రాండ్ నాలుగు కొత్త, ఆకర్షణీయమైన వ్యక్తిత్వాలు ప్రవేశం గురించి ప్రకటించింది. సిద్ధార్థ మల్హోత్ర, బాదర్షా, నాగ చైతన్య, పాయల్ ధరే కంపెనీ వారి కొత్తబ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తారు. బ్రాండ్ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ఇప్పుడు వీరు రోహిత్ శర్మ, జస్ప్రిత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ లతో చేరుతారు. కలిసికట్టుగా, వారు భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన క్రికెట్, సినిమా, సంగీతం, గేమింగ్ అభిరుచులను ప్రతిబింబించడమే కాకుండా, రాయల్ స్టాగ్.. గొప్పగా జీవించండి (లివ్ ఇట్ లార్జ్) విధానాన్ని నిర్వచించే సాహసవంతమైన స్ఫూర్తి, ధైర్యంగా తీసుకునే నిర్ణయాలు, లోపాలు లేని లక్ష్యాన్ని సూచిస్తారు.

## రగ్బీ జిల్లా జట్టుకు ఎంపికైన ఉంగుటూరు విద్యార్థులు


ఉంగుటూరు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రగ్బీ కృష్ణాజిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుని సిహెచ్ .అనిత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి జట్టు కు క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగినట్లు చెప్పారు. ఈ పోటీలలో ఉంగుటూరు జిల్లా పరిషత్ పాఠశాల నుండి విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టుకు ఎంపికైనట్లు వివరించారు. రగ్బీ ఆటలో అండర్ 17 బాలుర విభాగంలో ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ఎస్ గణేష్ బాలికల విభాగంలో సిహెచ్. విన్నీ, భవ్య శ్రీ జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. అండర్ 14 బాలుర విభాగంలో 8వ తరగతి చదువుతున్న డి. చేతన్ సింహ, 9వ తరగతి చదువుతున్న డి.తనుష్ కుమార్, బాలికల విభాగంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న టీ ప్రవల్లిక బి రిషిత ఉమ్మడి కృష్ణాజిల్లా జట్టుకు ఆయా విభాగాలలో ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయిని తెలిపారు. అండర్ 17, అండర్ 14 బాలబాలికల విభాగాలలో ఉంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఉమ్మడి కృష్ణాజిల్లా రగ్బీ జట్టుకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుని క్రాంతిని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పులి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులు, ప్రధానోపాధ్యాయుని సిహెచ్.అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## యార్లగడ్డ చొరవతో జాతీయ రహదారి సుందరీకరణకు నిధులు మంజూరు

గన్నవరం



నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రామవరప్పాడు నుండి గన్నవరం విమానాశ్రయం వరకు ఏయిర్పోర్ట్ కారిడార్ రహదారికి ఇరువైపులా సుందరీకరణ పనులకు నిధులు సాధించారు. ప్రపంచస్థాయి నగరంగా రూపుదిద్దుకోనున్న రాష్ట్ర రాజధాని అమరావతికి వచ్చే పారిశ్రామికవేత్తలు, విదేశీ ప్రముఖులు, వీఐపీలు, వివిఐపీలు గన్నవరం విమానాశ్రయం నుండి ఇదే దారిలో రాకపోకలు సాగించాల్సి ఉంది. ప్రముఖులు సంచరించే ఈ మార్గం వ్యర్ధాలతో నిండి దుర్వాసన వెద చల్లుతుండటం సరికాదని, దీన్ని అభివృద్ధి చేయాలని భావించిన యార్లగడ్డ విమానాశ్రయం నుండి రామవరప్పాడు రింగ్ వరకు చెత్త చెదారంతో అధ్వాన్నంగా ఉన్న రహదారిని అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ మేరకు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాదకరంగా మార్చి సుందరీకరణ పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ దశలో వివిధ ప్రభుత్వశాఖలు తమ పరిధి కాదంటూ తప్పించుకోవటంతో ఈ పనులు చేపట్టాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదించిన ఎమ్మెల్యే వెంకట్రావు ఇదే అంశాన్ని గత అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రస్తావించి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రహదారి అభివృద్ధి, పచ్చదనం ఏర్పాటు చేయటం, రెండేళ్లపాటు నిర్వహణ నిమిత్తం అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి రూ.7.98 కోట్లు మంజూరు చేస్తూ టెండర్లు ఆహ్వానించారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఈ సందర్భంగా యార్లగడ్డ కృతజ్ఞతలు తెలిపారు.

# సంపాదకీయం

## విరాట్ స్వరూపుడు విశ్వకర్మ

విశ్వమంగళ మాంగళ్య విశ్వ విద్యా వినోదినేబీ విశ్వ సంసార భీజాయ నమస్తే విశ్వ కర్మణే. విశ్వాయ విశ్వ రూపాయ నమస్తే విశ్వ మూర్తియేబీ విశ్వ మాత పితా రూప విశ్వకర్మ నమోస్తుతే. సకల ప్రాణి కోటిని సృష్టించు జగత్పతి విశ్వకర్మ ఆవిర్భావం ఈ సృష్టికి పూర్వమే స్వయంభువుగా వెలసిన రూపమే విశ్వకర్మ. పరమాత్మ విశ్వకర్మ ఐదు ముఖాలతో, పది చేతులతో స్వయంభువుగా అవతరించిన రూపంగా భావిస్తారు. విశ్వకర్మ విశ్వకర్మ ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో, శుక్ల యజుర్వేదంలో సృష్టి కర్తగా పేర్కొనబడినాడు. అథర్వణ వేదంలో ఆహార ప్రదాతగా వర్ణించ బడినాడు. పురుష సూక్తంలో విరాట్ పురుషుడుగా కీర్తించబడినాడు. సహస్ర బాహుగా, సహస్ర చక్షుగా, సహస్ర పాదుడుగా, సహస్ర ముఖుడుగా అన్ని వేదాలలో వర్ణించబడినాడు. సకల వేదముల ప్రకారం విశ్వకర్మయే సృష్టికర్త. వేదములు విశ్వకర్మను సర్వపాప సంహర్తగా పేర్కొనాయి. సర్వ దిక్కులను పరికించు దృష్టి కలిగిన అమితశక్తి కలవాడు కనుకనే ఈయన భగవంతుడు అని ఋగ్వేదము ఈయనను భగవంతునిగా పరిగణించింది. మహా భారతము ఈయనను వేయికళలకు అధినేతగా అభివర్ణించింది. అర్చమూర్తిని విశ్వకర్మ పురాణము పంచ శీర్షుడుగా వర్ణించింది. విరాట్ వి భగవానుడు (పంచ ముఖుడు) ఐదు ముఖములు కలవాడు. సృష్టి తొలినాళ్ళ నుంచి సుప్రసిద్ధులైన శిల్పకారులు ఐదు మంది ఉన్నారు. వారు విశ్వకర్మకు జన్మించారు. విరాట్ విశ్వకర్మ యొక్క పంచ ముఖాల నుండి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలు ఉద్భవించారు, ఈ పంచ బ్రహ్మల నుండి వారి సంతతి అయిన ఐదుగురు (సనగ, సనాతన, అహభౌసన, ప్రత్నస, సుపర్ణస.) పంచార్షేయ బ్రాహ్మణులు (విశ్వ బ్రాహ్మణులు) ఉద్భవించారు. వీరి ద్వారా చేయు శాస్త్రం, వృత్తులు నిర్ధేశింప బడినవి. వీటితో పాటు పౌరోహిత్యం కూడా వారి వృత్తులలో భాగమే. ఈయనను దేవతల శిల్పి (దేవా శిల్పి) అంటారు. వృత్తి విద్యలు, నిర్మాణ, ఇంజినీరింగ్ విభాగాలకు సంబంధించిన విద్యలకు ఈయన అధిపతి. విశ్వకర్మ సకల కళలకు ఆది దేవుడు, అధిపతి. దేవలోకాలను నిర్మించిన భవన శిల్పి, వాస్తు శిల్పి, స్థపతి (ఆర్కిటెక్చర్). దేవతలకు ఆకాశాన విహరించే పుష్పక విమానాలు, ఆయుధాలు, వివిధ రకాల సువర్ణాభరణాలు మరియు పనిముట్లను సృష్టించి ఇచ్చిన రూప శిల్పి, విశ్వకర్మ భగవానుడు సమస్త హస్త కళలన్నింటికి ఆది దేవుడు, విశ్వము యొక్క ప్రధాన రూపశిల్పి. విశ్వకర్మ ప్రపంచానికి దైవ యాంత్రికుడు (ఇంజనీరు). మొత్తం విశ్వం యొక్క దివ్య చిత్ర లేఖకుడు, మరియు అన్ని దేవతల 'రాజ భవనాలు అధికారిక భవన నిర్మాతగా వున్నాడు. విశ్వకర్మ దేవతల ఆయుధాలను రూపకర్త ఉన్నాడు. వెయ్యి హస్తకళ ఆకృతులకు కార్యనిర్వాహణాది కారి. దేవతల యొక్క వడ్రంగి, చేతివృత్తుల అత్యంత ప్రముఖత, అన్ని ఆభరణాలు యొక్క రూపకర్త మరియు ఒక గొప్ప మరియు శాశ్వత కీర్తిని కలిగిన దేవుడు యొక్క అధినేత అని మహా భారతంలో ఆయన గురించి వివరిస్తుంది. నాలుగు యుగాలన్నింటి లోను ఆయన దేవతలకు అనేక పట్టణాలు మరియు రాజ భవనాలు నిర్మించి ఇచ్చిన స్థపతి, వాస్తు మరియు భవన శిల్పి. సత్య యుగంలో ఇంద్రుడు పరిపాలించే ఇంద్ర లోకాన్ని, త్రేతాయుగంలో స్వర్ణ లంకని ద్వాపర యుగంలో ద్వారకా నగరాన్ని, కలియుగంలో హస్తినా పురాన్ని, ఇంద్ర ప్రస్థాన్ని నిర్మించిన అద్భుత శిల్పి, గొప్ప స్థపతి. పుట్టుక, ఆకారం లేకుండా స్వయంభుగా వెలసిన ఈ విశ్వకర్మ భగవానుని ప్రతి యేట ఎంతో ఘనంగా భక్తి శ్రద్ధలతో పండగగా విశ్వకర్మీయులు జరుపు కుంటారు. శ్లో॥ నభూమి నజలం చైవ నతేజో నచ వాయవ: నచబ్రహ్మ నచవిష్ణు నచ రుద్రస్య తారకః సర్వ శూన్య నిరాలంబో స్వయంభూ విశ్వకర్మణ. (మూల స్తంభ పురాణం)...భూమి, నీరు, అగ్ని, వాయువు,ఆకాశము, మరియు బ్రహ్మ, విష్ణు, మహేశ్వర – ఇంద్ర –సూర్య – నక్షత్రములు పుట్టక ముందే విశ్వకర్మ తనంతట తాను స్వయంభు రూపమై అవతరించి నాడు. ఐదు ముఖాలతో పంచ తత్వాలతో, పంచ రంగులతో, పంచ కృత్యములతో వెలసిన విశ్వకర్మ దేవుడు విశ్వ బ్రాహ్మణులకు కులగురువైనాడు. శ్లో॥ పూర్వావనా త్సానగః దక్షణా త్సనాతనఃబీ అపరా దహభూవః ఉద్వీచ్యాం ఉర్ధవాత్సుపర్ణః విశ్వకర్మ పరాత్పరుని యొక్క తూర్పు ముఖమైన సద్యోజాతములో సానగ బ్రహ్మర్షి మను బ్రహ్మయు, దక్షిణ ముఖమైన వసుదేవములో సనాతన మహర్షి యను మయబ్రహ్మయు, పశ్చిమ ముఖమైన అఘేరియునందు అహభూవ మహర్షి యను త్వష్ట బ్రహ్మయు, ఉత్తర ముఖమైన తత్పురుషములో ప్రత్న మహర్షి యను శిల్పి బ్రహ్మయు, ఊర్ధ్వ ముఖమైన ఈశానములో సువర్ణ మహర్షియను విశ్వజ్ఞ బ్రహ్మయు ప్రభవించినట్లు చెప్పబడినది. ఋక్ వేదం లోని పదవ మండలం 81,82 సూక్తాలు విశ్వకర్మ యొక్క సృష్టి నిర్మాణ క్రమాన్ని వివరిస్తాయి. అందరికీ సుపరిచితమైన పురుష సూక్తం కూడా విశ్వకర్మను విరాట్ పురుషునిగా వర్ణించింది. పూర్వం వృత్తి సమాజంలోని ప్రజలకును, ప్రభువులకును తమ విజ్ఞానాన్ని తమదైన శైలిలో ప్రపంచానికి చాటి చెప్పడానికి ఉపయోగపడే కళానైపుణ్యం విశ్వకర్మీ యులది. ప్రాచీన విజ్ఞానానికి నిలువుటద్దం ఈ వృత్తులు. అసలు ఈ సమాజం నడవడానికి వీరి పాత్ర కీలకంగా ఉంటుంది. విశ్వ బ్రాహ్మణులు పంచ వృత్తులతో పాటు పౌరోహిత్యం కూడా చేస్తారు, పూర్వ కాలంలో, రాజ్యానికి శుభములు సమ కూర్చేందుకు, పొరుగు దేశరాజుల దండయాత్రల వంటి విషమ పరిస్థితుల లోను మంత్రి, జ్యోతిష్కులు, పురోహితులతో రాజు సమాలోచనలు జరిపేవాడు. వివాహాది షోడశ కర్మలు, పూజలు, వ్రతాలు మరియు యజ్ఞ యాగాదులు, జరుపడానికి సామన్య ప్రజలు జ్యోతిషుని, పురోహితుని తప్పక ఆశ్రయించేవారు. ఈ విశ్వకర్మల గురించి వేద, పురాణ, ఇతిహాసాలలో, ప్రాచీన సాహిత్యంలో,ఆధునిక సాహిత్యంలో వీరి గురించి ప్రస్తావించ బడినది. ఉదహరణకు ప్రజాకవి వేమన తన శతకంలో అంటాడు "విశ్వకర్మ లేని విశ్వంబు లేదు" అని మరోక చోట "విశ్వకర్మ దేవాది దేవుడు" అని ప్రస్తావించాడు. ఇదే విధముగా విశ్వకర్మ గురించి నన్నయ, తిక్కన, ఎఱ్రన, గోన బుద్దారెడ్డి, హూళక్కి భాస్కరుడు, కంకంటి పాప రాజు, మారన, పోతన, శ్రీనాధుడు, చేమకూర వేంకటకవి, పుష్పగిరి తిమ్మన, ధూర్జటి, బద్దేన, వేమన, తరిగొండ వెంగమాంబ, మట్ల అనంతరాజు, దొంతిరెడ్డి పట్టాభి, రామదాస కవి మొదలగు వారెందరో వారి వారి రచనలలో ప్రస్తావించారు. విశ్వ బ్రాహ్మణుల వృత్తుల ద్వార సమాజ నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషిస్తూ వస్తున్నారు. వీరిని ఈ సమాజంలో ఆచార్య, దైవజ్ఞ , ఆచారి అనే పేర్లతో పిలుస్తుంటారు. దేవాలయాలలో విగ్రహాలు తయారు చేయువారు విశ్వకర్మలే. ఇంతటి ప్రత్యేకతలు కలిగిన వీరు పూర్వం యంత్ర పరికరాలు రాక ముందు పనులన్ని మానవ శ్రమ తోనే ముడిపడి ఉండేవి. లోకంలో మానవ జీవనానికి విశ్వకర్మీయుల కులవృత్తులు ప్రధాన ఆధారంగా ఉండేవి, ఉన్నాయి.ఈ విశ్వకర్మ కులంలో జన్మించిన శ్రీమద్వి విరాట్ శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి కుల వృత్తులను చేస్తూనే కాల జ్ఞానాన్ని చెప్పాడు. నిష్టాగరిష్టులైన ఈ విశ్వ బ్రాహ్మణులు కుల వృత్తులనే కాక జ్యోతిష, పౌరోహిత, యంత్ర, గృహవాస్తు నిర్మాతలుగా, విద్యా వేత్తలుగా, వైద్యులుగా, ప్రకృతి వైద్యులుగా, శాసన లేఖకులుగా, ఆర్కిటేక్చర్లుగా, సివిల్ ఇంజనీయర్లుగా, అన్ని రంగాలలో, నాటి నుండి నేటి వరకు సకల కళల యందు వీరి ప్రావీణ్యతను నిరూపిస్తూ ఈ విశ్వం నందు నిష్ణాతులై విరాజిల్లుతున్నారు.

# పాఠశాలల్లో "ప్రతిజ్ఞ" అనుసరణీయమే


మనదేశంలో ఉదయం దాదాపు ప్రతి పాఠశాలలో ప్రార్ధనా సమయంలో ఇంగ్లీష్ లోనో, తెలుగు లోనో, ఇతర భాషలలోనో తప్పనిసరిగా పిల్లలు చదివే "భారత దేశం నా మాతృభూమి, భారతీయు లందరూ నా సహోదరులు.." అనే "ప్రతిజ్ఞ" (ప్లెడ్జ్) చదువుతారు. అయితే ఆ ప్రతిజ్ఞ రాసిన గొప్ప జాతీయ భావాలు కలిగిన రచయిత మాత్రం చాలా మందికి తెలియదు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాల దిన చర్యను ప్రారంభించే ముందు వందే మాతరం, జనగణమన జాతీయ గీతాలతో పాటు 'భారతదేశము నా మాతృభూమి..' అనే ప్రతిజ్ఞను సామూహికంగా చేసే విషయం నిత్య అనుసరణీయమే. వందేమాతరం రాసింది బంకించంద్ర ఛటర్జీ, జనగణమన రాసింది రవీంద్రనాథ్ ఠాగూర్ అని, సారే జహాసే అచ్ఛా రాసింది మహమ్మద్ ఇక్బాల్ అని పిల్లలను అడిగితే సమాధానం చెప్తారు. పాఠశాల క్విజ్ పోటీలలో తప్పక వేసే ప్రశ్నలు ఇవి. కానీ ప్రతిజ్ఞ రచయిత గురించి పుస్తకాలలో లేక ఉపాధ్యాయులకు, విద్యార్థులకు తెలియ పరచకుండా ఉంచడమే బాధాకరం. తెలంగాణ లోని నల్గొండ సమీపం లోని అన్నెపర్తిలో పుట్టడమే ఆయన చేసుకున్న పాపమో, లేక ఈ తెలంగాణ గడ్డకు కలిగిన శాపమో? నాటి పాలకుల పక్షపాత వైఖరియో తెలియదు కాని...జాతీయ భావం ప్రేరేపించే ప్రతిజ్ఞ యాభై ఏళ్లకు పైబడి పాఠ్య పుస్తకాల్లో ముద్రితమై కనిపిస్తున్నా అది రాసిన రచయిత పేరు దశాబ్దాలుగా ఎక్కడా ప్రస్తావించక పోవడం బాధాకరం. తెలుగుతో పాటు సంస్కృతం, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, గుజరాతీ, మరాఠీ.. తొమ్మిది భాషల్లోకి అనువాదమై, ఆరు దశాబ్దాల కిందటి నుంచే పాఠ్య పుస్తకాల్లో ప్రచురించిన ఈ ప్రతిజ్ఞను తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతే గుర్తించడం గమనార్హం. కారణం ఈ ప్రతిజ్ఞను రాసింది తెలంగాణ వాసి కావడమే. ఆయనే నల్గొండ జిల్లా, అన్నెపర్తికి చెందిన తెలుగు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు. వెంకట సుబ్బారావు (1916 జూన్ 10 – 1988 ఆగష్టు 13) 1916, జూన్ 10న పైడిమర్రి వెంకట రామయ్య, రాంబాయమ్మ దంపతుల కు నల్లగొండ కేంద్రానికి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండ లోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రం లోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఆయన జమిందారీ, భూస్వామ్య వెట్టిచాకిరీని నిరసిస్తూ ఎన్నో కథలు రాశారు. ఆయన తన



18వ ఏటనే కాలభైరవుడు (1936) పేరున చిన్న నవల రాశారు. దేవదత్తుడు, తులసీదాసు, త్యాగరాజు మొదలైన పద్య కావ్యాలు, బ్రహ్మ చర్యము, గృహస్థ జీవితము, స్త్రీ ధర్మము, ఫిరదౌసి, తార, శ్రీమతి అనే నాటకాలు రాశారు. సింగపురీ నృకేసరీ శతకం, బాల రామాయణం మొదలైన రచనలు, అనేక అనువాద రచనలు కూడా చేశారు. గోలకొండ, సుజాత, ఆంధ్రపత్రిక, భారతి, నవజీవన్, ఆనందవాణి పత్రికలలో అయన రచనలు ప్రచురితమైనాయి. ఆయన పద్యాలు గోలకొండ కవుల సంచికలోను, కథలు ఉషస్సు కథా సంకలనం, తెలంగాణ తొలితరం కథలులో 'నౌకరి' కథ వచ్చింది. 1945లోనే ఉషస్సు కథల సంపుటిని వెలువరించారు. 1945–46 లలో నల్లగొండలో జరిగిన ఆంధ్రసారస్వత పరిషత్తు సభలలో ప్రముఖ పాత్ర వహించారు. పదవీ విరమణ తర్వాత సర్వేలు గురుకుల పాఠశాలలో కొంతకాలం స్వచ్ఛందంగా పనిచేశారు. చైనా యుద్ధ సమయంలో ఆయన విశాఖ పట్టణంలో ట్రెజరీ అధికారిగా పనిచేస్తున్న కాలంలో, విద్యార్థులలో దేశభక్తిని పెంపొందిం చేందుకు పైడిమర్రి "ప్రతిజ్ఞ"కు 1962 సెప్టెంబర్ 17న రూపకల్పన చేశారు. రాసిన దానిని 1963లో విశాఖపట్నం లోని ఒక పాఠశాలలో తొలిసారిగా ప్రతిజ్ఞ చేయించారు. "ప్రతిజ్ఞ"ను ప్రముఖ రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు తెన్నేటి విశ్వనాథం దృష్టికి తీసుకెళ్లగా, సాహితీవేత్త అయిన అప్పటి విద్యాశాఖ మంత్రి, విజయ నగరం రాజాగా పేరు గాంచిన పీవీజీ రాజుకు అంద చేశారు. ఆయన నాటి ముఖ్య మంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డితో చర్చించారు. 1963లో "ప్రతిజ్ఞ" ను పాఠ్య పుస్తకాలలో చేర్చి ప్రతిరోజు ప్రార్ధనా సమయంలో చదివిం చాలని ఉత్తర్వులు జారీ చేసారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయ నిపుణుడు మహ్మద్ కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహా మండలి సమావేశం జరిపి నపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించారు. 1965 తర్వాత కేంద్ర ప్రభుత్వం దీనిని ఇంగ్లిష్ లో పొందుపరచి దేశవ్యాప్తంగా అమలు చేశారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలాను గుణంగా కొన్ని స్వల్ప మార్పులు జరిగి, కొన్ని గ్రాంథికం పదాల స్థానంలో వాడుక భాష వాడి, ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి తెచ్చారు.1965 జనవరి 26 నుంచి దేశ వ్యాప్తంగా పాఠశాలల్లో చదువు తున్నారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధాన మంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015–16 విద్యా సంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు.

# హైదరాబాదు విలీనం పూర్వాపరాలు

భారతదేశ చరిత్రలో సెప్టెంబర్ 17 1948 చిర స్మరణీయ మైన దినం. భారత్ సేనాధి పతుల వ్యూహరచన చాతుర్యానికి, సేనల అసమాన పరాక్రమానికి ప్రతిష్ట చేకూర్చిన రోజు. కోటిన్నర ప్రజల చిర వాంఛ ఫలప్రద మైన రోజు. హైదరాబాద్ పై భారత ప్రభుత్వ పోలీసు చర్య విజయ వంతంగా ముగిసిన సంఘటనకు సాక్ష్యం అయిన రోజు. దక్షిణ ప్రాంత భారత సర్వ సేనాని లెఫ్టినెంట్ జనరల్ మహారాజా రాజేంద్ర సింహ్ జీ సాటిలేని మేటి వ్యూహ రచనకు నిలువు టద్దంగా నిలిచిన రోజు. సెప్టెంబర్ 13 వ తేదీ తెల్లవారు జామున మూడు గంటలకు భారత సేనలు సంస్థానం నలువైపుల నుండి "చలో సికింద్రాబాద్" అని ముందు అడుగు వేశాయి. సికింద్రాబాద్ చేరవలసిన ప్రధాన సేనా వాహిని మేజర్ జనరల్ జయంత్ నాథ్ చౌదరి నాయకత్వంలో షోలాపూర్ నుండి నేరుగా సికింద్రాబాదుకు బయల్దేరింది. ఈ సేనలో ఒక దళం నల్ దుర్గ్ నుండి ఉత్తరంగా జాల్నా మీదికి సాగింది. దక్షిణాన హొస్పేట వద్ద, మైసూర్ సేనకు సంబంధించిన బ్రిగేడియర్ బాల్, మధ్య ప్రాంతం డి ఐ జి పార్థసారథి అయ్యంగార్ నేతృత్వంలో మైసూర్ సేన, కొంత మద్రాస్ ప్రత్యేక పోలీసు దళం, మరికొంత మునీరాబాద్ వద్ద తుంగభద్ర పై గల వంతెనను స్వాధీన పరచుకొని ముందుకు సాగాయి. కొంచెం తూర్పుగా కర్నూల్ వద్ద మైసూర్ అశ్వికదళం జాతీయ పోలీసు బలగం తుంగభద్ర రైలు వంతెన స్వాధీన పరచుకొని గద్వాల్ దిశగా సాగాయి. విజయ వాడ వద్ద నుండి బ్రిగేడియర్ మదన్ సింగ్ ఆధ్వర్యంలో ఒక సేనా దళం ఉత్తర ప్రాంత డిఐజి సుబ్బరాయన్ ఆద్వర్యంలో కొంత పోలీసు బలగంతో బయలు దేరాయి. సేవాదళం రెండు భాగాలుగా విడివడి... ఒకటి రైలు మార్గం వెంట ఖమ్మం మీదుగా వరంగల్, రెండవది సూర్యాపేట మీదుగా సికింద్రాబాద్ లక్ష్యాలుగా పురోగమించాయి. ఉత్తరాన కొంత సేన, కొంత పోలీసు బలగం బాలార్ష ను ఆక్రమించాయి. ఆ సమీపంలో గోదావరి పై గల రైలు వంతెనకు ప్రమాదం లేకుండా చేశాయి. పడమరగా కానేర్గాం వద్ద నుండి కొంత పోలీసు బృందం, హింగోలి దిశగా బయలు దేరగా, వాయవ్యంగా తాల్వాద్ నుండి ఒక సైనిక దళం ఔరంగాబాద్ కు సాగింది. షోలాపూర్, విజయవాడ, తాల్వాద్ నుండి బయల్దేరిన ప్రధాన సేన దళాలు... ఎలాంటి ప్రతిఘటనలు కేంద్రీకృతం కాకుండా చేసేందుకు, స్వాధీనమైన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు, సంఘ విద్రోహ శక్తులను మట్టుపెట్టే కార్యక్రమంలో నిమగ్నమయ్యారు. హొస్పేట, కర్నూలు, విజయవాడ నుండి బయలు దేరిన బలగాలు మద్రాస్ ప్రాంత సేనాని మేజర్ జనరల్ రుద్ర పర్యవేక్షణ కింద పని చేశాయి. ఈ దండయాత్రలో సిక్కులు గూరా?లు మద్రాసు బొంబాయి తదితర పోలీసులు పాల్గొన్నారు. సేనాధిపతులలో ఇరువురు ఆంగ్లో–ఇండియన్లు కూడా ఉన్నారు. 13వ తేదీ సూర్యోదయం వేళ భారత వైమానిక దళాలు విజయవాడ ప్రాంతం నుండి ఎయిర్ వైస్ మార్షల్ ముఖర్జీ నాయకత్వంలో, నిజాం సంస్థానం లోని వరంగల్ బీదర్, ఔరంగబాద్ విమానాశ్రయాలను ఆనవాళ్లు లేకుండా చేశాయి. వాస్తవానికి భారత సేనలు సంస్థానం లోకి తరలి వస్తున్న విషయం 13వ



తేదీ ఉదయం 11గంటలకు కానీ బయటకు తెలియనే లేదు. ఢిల్లీలో ఈ విషయాన్ని భారత ప్రభుత్వం బహిర్గతం చేసింది. భారత సైన్యం మెరుపు వేగంతో అన్నివైపుల నుండి సికింద్రాబాద్ వైపు, హైదరాబాద్ వైపు బలగాలు అవిశ్రాంతంగా ముందుకు సాగాయి. 14న మధిర అలంపూరుబీ 15న వనపర్తి, దౌలతాబాద్, సూర్యాపేట, ఖమ్మం మెట్టు, హొమ్నాబాదు, ఔరంగాబాదు భారత సేనల వశమైనాయి. హొమ్నాబాదు పతనంతో, భారత సేనలు సికింద్రాబాదుకు 10 మైళ్ళ పరిధిలోకి వచ్చాయి. అలా ముందుకు వెళ్లి ఆ రాత్రికి జహీరాబాద్ చేరాయి. నిజాం నవాబుకు దిక్కు తోచని స్థితి ఎదురయింది. ఇలాంటి స్థితిలో జార్జి రాజుకు, ట్రూమన్ కు విజ్ఞప్తులు పంపు కున్నాడు. అయినా ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవు. 16వ తేదీన వరంగల్, బీదర్, జాల్నా, సిర్పూగు, నారేటుపల్లి, సదాశివపేట సేనల వశమయ్యాయి. ఆరోజున అటు సోలాపూర్ నుండి నేరుగా సికింద్రాబాద్ వెళ్తున్న దళము, ఇటు విజయవాడ నుండి సూర్యాపేట సికింద్రాబాద్ రహదారిపై వెళుతున్న దళము నువ్వా నేనా అంటూ పోటీపడి ముందుకు సాగాయి. 17వ తేదీన హింగోలి సేనల వశమైంది. ప్రధాన దళాలు రెండు హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాల శివార్లకు చేరుకున్నాయి. దక్షిణ ప్రాంత సర్వ సేనాధిపతి రాజేంద్ర సింహ్ జీ నిజాంను ఉద్దేశించి... "ఇక లాభం లేదు. లొంగీ పోయి అనవసర అయాచిత ప్రాణ నష్టం లేకుండా చూసుకోండి" అంటూ హితవు పలికారు. ఇక గత్యంతరం లేదని గ్రహించిన 17వ తేదీ సాయంత్రమే దాసోహం అన్నాడు. హైదరాబాదును ప్రత్యేక దేశంగా ఉంచాలని, కనీసం పాకిస్తాన్‌లో నైనా విలీనం చేయాలని విశ్వ ప్రయత్నం చేసిన నిజాం పన్నాగాలను ఉక్కుమనిషి పటేల్ బద్దలు కొట్టాడు. నిజాం ఐక్యరాజ్య సమితికి భారతదేశంపై ఫిర్యాదు చేయడానికి దూతలను కూడా పంపాడు. భారత దేశంపై పోరాటానికి విదేశాల నుంచి ఆయుధ దిగుమతికి ప్రయత్నాలు చేశాడు. అయినా అతని ఆటలు, నిజాం ప్రధాని లాయక్‌అలీ నాటకాలు, పటేల్ ఎదుట పనిచేయ లేదు. పోలీసు చర్యలో భాగంగా నలువైపులా నుంచి వస్తున్న భారత బలగాలను చూసి నిజాం కింగ్‌కోఠి నుంచి బయటకు వచ్చి భారత ప్రతినిధి కె.ఎం.మున్షీని కలిశాడు. అప్పటికే సమాచార సాధనాలు తెగి పోవడంతో ఎటూ అర్థంకాక కాళ్ళ బేరానికి దిగాడు. లొంగు బాటుకు మించిన తరుణోపాయం లేదని మున్షీ చెప్పడంతో నిజాం ఒప్పుకోక తప్పలేదు. బొల్లారం వద్ద నిజాం నవాబు సర్దార్ పటేల్ ఎదుట తలవంచి లొంగి పోవడంతో 1948 సెప్టెంబరు 17న హైదరాబాదు రాజ్యం భారత యూనియన్‌లో విలీనమైంది.

# శివన్న గూడెం రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయండి

శివన్న గూడెం కి నిరంధించే ఎదుళ్ల రిజర్వాయర్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ (ఫుల్ లెవెల్ సప్లై) పెంచకుండా కిందికి ఉండేలా చూడండి

నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలతోపాటు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ కి త్రాగునీటి కోసం శాశ్వత పరిష్కారం

చౌటుప్పల్ మండల సాగునీటి కోసం చిన్న మూసి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే మొదలు పెట్టాలి

.... శివన్న గూడెం రిజర్వాయర్ పనుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16( ప్రభాత సూర్య):** మునుగోడు నియోజకవర్గం లోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు, రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్టిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు... శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు... తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి, నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు... ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ ఎస్ ఎల్ (ఫుల్ సప్లై లెవెల్, పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా.. అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ ఎస్ ఎల్ గా ఉండాలని పట్టుబడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని, నిర్ణయించిన 437 ఎఫ్ఎస్ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు అవసరమైతే నేను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు.. నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతో పాటు మల్కాపురంలో తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ( టిజిఐఐసి ) ఏర్పాటుచేసిన పారిశ్రామిక పార్కు కూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే శివన్న గూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశారు.. ఆ పనుల పురోగతిపై చర్చించారు.. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి చిన్న మూసి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలం లోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్లు ఫోరం సభ్యులు ఎమ్మెల్యే కి తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మాల్ ఎస్ ఈ. శ్రీనివాసరెడ్డి, మర్రిగూడెం ఈ ఈ రాములు, చండూరు డి ఈ కాశీం లతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి, సత్తిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లు పాల్గొన్నారు...

# ప్రజలకు మరింత చేరువలో పాస్పోర్టు సేవలు.

రాయదుర్గంలో అత్యాధునిక సదుపాయాలతో
సరికొత్త పాస్పోర్టు సేవా కేంద్రం.....





**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం పాత ముంబయి రోడ్డులో సిరి బిల్డింగ్లో 31,000 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన కొత్త పాస్పోర్టు సేవా కేంద్రాన్ని సాంకేతిక పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్ పట్టణం మహేందర్ రెడ్డి , పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ , గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ శ్రీ వి. గంగాధర్ రెడ్డి ,డాక్టర్ కే జై శ్రీనివాస్ జాయింట్ సెక్రటరీ ,సిపిఓ,రీజినల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ శ్రీమతి స్నేహజ ఐ ఎఫ్ ఎస్, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... పాస్పోర్ట్ అనేది భారతీయుల అంతర్జాతీయ గుర్తింపు పత్రం అని, అత్యవసర పరిస్థితుల్లో అవసరం ఏర్పడే ముందే యువత పాస్పోర్ట్ తీసుకోవాలని సూచించారు. కొత్త భవనంలో రోజుకు 1000 స్లాట్లు అందుబాటులో ఉండడం వల్ల సేవల సామర్థ్యం గణనీయంగా పెరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ కేంద్రం శేరిలింగంపల్లి ప్రజలకు మరింత మెరుగైన సౌకర్యాలను అందించడంతో పాటు, అత్యవసర అవసరాల సమయంలో వేగవంతమైన సేవలు అందించేలా రూపుదిద్దుకుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో గత 11 ఏళ్లలో పాస్పోర్టు సేవలను దేశ ప్రజలకు చేరువ చేయడానికి అనేక సంస్కరణలు చేపట్టారు. 2014లో దేశవ్యాప్తంగా 110 పాస్పోర్టు సేవా కేంద్రాలుండగా, నేడు ఆ సంఖ్య 550కు పైగా పెరగడం ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించిందని, పాస్పోర్ట్ జారీ ప్రక్రియను సులభతరం చేసి వేగవంతం చేసినట్లు పేర్కొన్నారు. ఇంతకుముందు టోలీచౌకీ షేక్పేట్లోని ఆనంద్ సిలికాన్ చిప్ భవనంలో కొనసాగుతున్న పాస్పోర్టు సేవా కేంద్రాన్ని ఇప్పుడు రాయదుర్గం సిరి బిల్డింగ్లోకి మార్చారు. అత్యాధునిక సదుపాయాలతో మంగళవారం ప్రారంభమైన ఈ కేంద్రం ఇకపై పూర్తిస్థాయిలో ప్రజలకు అన్ని సేవలను అందిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం రాష్ట్ర, జిల్లా,సీనియర్ నాయకులు,డివిజన్ నాయకులు,మహిళ నాయకులు,మహిళ కార్యకర్తలు అనుబంధ సంఘాల ప్రతినిధులు,అభిమానిలు తదితరులు పాల్గొన్నారు

# సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే.....

సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16( ప్రభాత సూర్య):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి విద్యార్థి యువకులకు అందించాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు మంగళవారం సంనారాయణపూర్ లో ఈ నెల 11 నుంచి 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవంలో భాగంగా నారాయణపురం మండల కేంద్రంలో బొమ్మగాని ధర్మ బిక్షం, దొడ్డి కొమరయ్య విగ్రహాలకు, మండల కేంద్రానికి చెందిన ఎడ్ల ఆశాలు స్మారక స్థూపం దగ్గర పార్టీ నాయకులతో కలిసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం రాజును తెలంగాణ ప్రాంతం నుండి తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలను అందించిన చరిత్రను బిజెపి పార్టీ వక్రీకరించి హిందూ ముస్లింల మధ్య జరిగిన యుద్ధంలా భావించి సమాజంలో హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నం చేస్తుందని దీనిని యువకులు విద్యార్థులు మేధావులు ప్రతిఘటించాలని వారు పిలుపునిచ్చారు సాయుధ పోరాటంలో సామాన్య మానవులను సమరంలో నడిపించిన ఘన చరిత్ర ఈ పోరాటానికి మట్టికి ఉన్నదని దాని వారసత్వంగానే మలిదశ తెలంగాణ పోరాటం ప్రారంభమై ఆఖరికి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని వారు తెలిపారు రాచకొండ ప్రాంతంలో గెరిల్లా దళాలకు అండగా నిలబడి గుత్తా సీతారాం రెడ్డి, రాజ బహుదూర్ గౌడ్, బొమ్మగాని ధర్మభిక్షం,కృష్ణమూర్తి లాంటి వాళ్లను ఈ ప్రాంతంలో పట్టుకొని చిత్రహింసలకు గురిచేసి గుత్తా సీతారాంరెడ్డిని కృష్ణమూర్తిలను కాల్చి చంపడం జరిగిందని వారు గుర్తు చేశారు మహానీయులు చనిపోయిన ఈ గడ్డ లో సాయుధ పోరాట అమరవీరుల స్మృతి వనాన్ని ఏర్పాటు చేసి అదేవిధంగా నేటి యువతీ యువకులకు విద్యార్థులకు ఆ యొక్క చరిత్రను తెలియజేయవలసిన అవసరం ప్రభుత్వాలపై ఉందని వారు ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా ట్యాంక్ బండ్ పై మహానీయుల విగ్రహాలను పెట్టాలని ప్రభుత్వమే అధికారికంగా తెలంగాణ విలీన దినంగా నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, కే శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య,కలకొండ సంజీవ, మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, పల్లె మల్లారెడ్డి, మంచాల జంగయ్య, మంచాల సైదులు, గుండు నరసింహ,పందుల యాదగిరి,ఎర్రోళ్ల లింగస్వామి, సింగపంగ రమేష్,మొగుదాల సత్తయ్య, బైకని రాజు, కొండూరు స్వామి,పల్లె రాములు, కర్నాటి మారయ్య, ఎడ్ల ఆశాలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఘనంగా వెల్కమ్ పార్టీ






**చౌటుప్పల్.సెప్టెంబర్16. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో మంగళవారం జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలుకుతూ వెల్కమ్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ కే శివ స్వరూప రాణి హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. అంతేకాకుండా విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి రానున్న వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. అనంతరం జూనియర్, సీనియర్ విద్యార్థులు కలిసి చేసిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ స్వాగతోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే సరస్వతి, ఉపాధ్యాయులు బి ప్రభాకర్, ఏ బాలరాజు, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, జంతిలాల్, జాన్, మానస, స్వప్న, ఏ ప్రకాష్, మురళీమోహన్ , పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన బత్తుల విప్లవ కుమార్ గౌడ్



**చౌటుప్పల్.సెప్టెంబర్ 16. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 14 వార్డులో వారం రోజుల క్రితం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ సోదరుడు పబ్బు శివ స్వర్గాస్తులు కాగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ కుమర్ గౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ్, మాజీ కౌన్సిలర్ సందగల్ల విజయసతీష్ గౌడ్, తూర్పునూరి రవి గౌడ్, చెరుకు రాజు గౌడ్, ఉడుగు నరసింహ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

రాధాకృష్ణ యాదవ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**బీజేపీ సేవా పక్షం 2025 – హఫీజ్ పేట్ డివిజన్ కార్యశాల హుడా కాలనీ లో, ఈ సమావేశం హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన : బీజేపీ సేవా పక్షం కార్యశాల జిల్లా కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్ ఆర్.ఆర్. జిల్లా అర్బన్ బీజేపీ వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ పిలుపుమేరకుసెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02.వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం డివిజన్ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించాలి, "హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి , నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణ (హైదరాబాద్ నిజాం పాలలోని ప్రాంతం ) భారతదేశంలో విలీనం అయింది,అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని అని అన్నారు,ఈ సమావేశంలో బీజేపీ సేవా పక్షం డివిజన్ కన్వీనర్ అజిత్ సేనాపతి , డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీధర్ రావు , మాజీ కౌన్సిలర్ రమణయ్య , బీజేపీ జిల్లా గీతా సెల్ కన్వీనర్ రవి గౌడ్ , బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు , బిజెపి జిల్లా ఐటీ సెల్ కో– కన్వీనర్ ప్రవీణ్ రెడ్డి , బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ పృథ్వీ కాంత్ గౌడ్ , డివిజన్ బీజేపీ ప్రధాన కార్యదర్శులు రాజు ముదిరాజ్ , జగదీశ్వర్ గౌడ్ , మహిళా నాయకురాలు పార్వతి , నిర్మలా , డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , శివ ముదిరాజ్ , డివిజన్ బిజెపి నాయకులు పీ శ్రీనివాస్ , నరసింహ యాదవ్, శ్రీకాంత్ , రామ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రామచంద్ర యాదవ్, బాలరాజు, ఆకాష్ గౌడ్, లక్ష్మణ్ , బీజేవైఎం నాయకులు మహేష్ గౌడ్ , రామకృష్ణ , ఇతర నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## పత్తి పంట పై, రసం పీల్చే పురుగు, ఎర్ర నల్లిపై, మునుగోడు ఏ డి ఏ బి..వేణుగోపాల్, క్షేత్రస్థాయి పరిశీలన



**మర్రిగూడ సెప్టెంబర్ 16 (ప్రభాత సూర్య)** మర్రిగూడ మండలంలో ఇందుర్తి పరిధిలోని శివన్నగూడెం గ్రామంలో పత్తి పంట పొలాలను సందర్శించి రసం పీల్చు పురుగుల మరియు ఎర్రనల్లి ఉధృతిని గమనించి రైతులకు సహాయ వ్యవసాయ సంచాలకులు మునుగోడు . వేణుగోపాల్ రైతులకు అవగాహన కల్పించారు మరియు నివారణ చర్యలను వివరించారు.పత్తి లో తామర మరియు ఎర్రవల్లి వంటి రసం పీల్చే పురుగు ఆశించినవని తెలియజేసినారు. ఫిప్రొనిల్ ం అసిటామిక్లోప్రిడ్ 400 లేదాడిఫెంతియురాన్ 400 లేదా క్లోర్ఫెనాపైర్ 300 అజాక్సీస్ట్రోబిన్ 200 వేపనూనె 1500 పిపిఎమ్ ం (టీ–స్టేన్) ఒక లీటర్ చొప్పున నీటిలో కలిపి ఒక ఎకరా పత్తి పంటపై పిచికారీ చేయవలెను. వీరి వెంట మండల వ్యవసాయ అధికారి సహస్ మరియు రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్....



**చందా నగర్ ప్రభాత సూర్య :** లింగంపల్లి బిహెచ్ఎల్ ఫ్లైఓవర్ నుండి అమీన్ పూర్ వయా శ్రీదేవి థియేటర్ అభివృద్ధి పనులు నాలాల విస్తీర్ణం ప్రపోజల్సును మంగళవారం కమిషనర్ జిహెచ్ఎంసి, ఆర్.వి. కర్ణన్ పరిశీలించడమైనది ఇట్టి కార్యక్రమంలో ఎం.పీ. రఘునందన్ రావు శేర్లింగంపల్లి జోనల్ కమిషనర్ బోర్కాడే హేమంత్ సహదేవ్ రావు, చీఫ్ ఇంజనీర్ సాహదేవ్ రత్నాకర్ , సూపరింటెండెంట్ ఇంజనీర్ శంకర్ సిటీ ప్లానర్ శ్యామ్, డిప్యూటీ కమిషనర్ శశి రేఖ, అసిస్టెంట్ సిటీ సిటీ ప్లానర్ నాగిరెడ్డి, మరియు స్థానిక ప్రజలు ప్రజాపతి నిధులు పాల్గొన్నారు.

# అందెల సుమలత యాదవ్ సంవత్సరిక కార్యక్రమం

**శ్రద్ధాంజలి ఘటించిన బీసీ ఐక్యవేదిక నాయకులు**

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** యువజన నాయకుడు అందెల కుమార్ యాదవ్ సతీమణి కీర్తిశేషులు అందెల సుమలత యాదవ్ సంవత్సరికం లో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ.. ఆత్మీయంగా ఆప్యాయంగా పలకరిస్తూ అందరిలో కలిసిమెలిసి ఉంటూ తన నడవడికతో మా అందరి మనసులు గెలుచుకొని అందనంత దూరానికి వెల్లిన మా జ్ఞాపకాలలో నువ్వు ఎల్లప్పుడు మాతోనే ఉంటావని మీ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని అన్నారు. అందెల కుమార్ యాదవ్ కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బీసీ కులాల సంఘాల రాష్ట్ర నాయకులు బండి రామకృష్ణ గౌడ్ సీనియర్ జర్నలిస్ట్, దౌల్తాబాద్ బీసీ నాయకులు కృష్ణ యాదవ్, అందేలా సత్యనారాయణ యాదవ్, పాశం రాజు యాదవ్, గోపి నగర్ బిసి సంఘాల అధ్యక్షులు ఎస్ హరికృష్ణ చారి, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు



పాములేటి యాదవ్, సంగారెడ్డి జిల్లా బీసీ సంఘం యువజన విభాగం అధ్యక్షులు పెరుగు గణేష్ యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్, అందెల కిరణ్ యాదవ్, అందేలా కిషోర్ యాదవ్, పులి సాయి యాదవ్, కొడకంచి శ్రీశైలం యాదవ్, అందేలా వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని కీర్తిశేషులు అందేలా సుమలత కి శ్రద్ధాంజలి ఘటించారు.

# శివమహాదేవ దేవాలయం నూతన ట్రస్టు కమిటీ ప్రమాణ స్వీకారం

**చౌటుప్పల్.సెప్టెంబర్ 16. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, లింగోజిగుడేం గ్రామంలోని శివ మహాదేవ దేవాలయం నూతన ట్రస్టు కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. శ్రీశ్రీశ్రీ శివ మహాదేవ దేవాలయ చైర్మన్ గా బండమీది ఎల్లయ్య, ధర్మకర్తలుగా బోసి అన్నపూర్ణ, బాత రాజు యాదయ్య, మందొరి నరేష్, చెరుకు సాయిబాబా, ఎక్స్ అఫీషియ మెంబర్ దొంతర బోని నరసింహాని లు ఎన్నికయ్యారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ నిఖిల్, ఆందోల్ మైసమ్మ దేవాలయం జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారమును దేవాలయ ఆవరణలో చేయించారు. అంతరం ధర్మకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బి.ఎన్.రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య , వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్





ఆకుల ఇంద్రసేనారెడ్డి , కాంగ్రెస్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ , మోగదాల రమేష్ గౌడ్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బండిమీద మల్లేష, మాజీ సర్పంచ్ ఊదర నరసింహ,ఎర్రగోనీ లింగస్వామి , కళ్లెం దయాకర్ రెడ్డి, తోర్పునురి శ్రీకాంత్ గౌడ్ , బండమీద వెంకటేష్,ఎర్రగోనీ లింగస్వామి , మందోరి సురేష్, ఊదర ఉదరి బుచ్చయ్య , పర్నే ధర్మారెడ్డి,ఎర్రగోనీ నవీన్ ,వలందస్ సతీష్, తీగల రాజు,బండారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా సేవా పక్షం కార్యాశాల సమావేశం

**చౌటుప్పల్.సెప్టెంబర్ 16. ప్రభాత సూర్య:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం భాజపా సేవా పక్షం - 2025 కార్యశాల సమావేశమును చౌటుప్పల మున్సిపాలిటీలోని పి.బి గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా పక్వార్డ మున్సిపల్ కన్వీనర్ ఆలె చిరంజీవి సేవా పక్షం - 2025 సంబంధించిన కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేశారు. సెప్టెంబర్ 17 బుధవారం భారత ప్రధానమంత్రి జన్మదినమును పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు, ఆత్మ నిర్భర్ భారత్, వికసిత్ భారత్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. నమో,యువ మోర్చా ఆధ్వర్యంలో 2- 3 కి//మీ మారథాన్ నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ... దివ్యాంగులకు సన్మానం, దివ్యాంగులకు ఉపకరణల పంపిణీ కార్యక్రమాలు చేయాలని సూచించారు. ప్రతి బూత్ స్థాయిలో మొక్కలు నాటడం దీన్ దయాల్ జీ సందర్భంగా మున్సిపల్ కేంద్రంలో నివాళు లర్పించడం లాంటి కార్యక్రమాలు చెయ్యాలని అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ పిలుపునిచ్చారు. అదేవిధంగా మున్సిపల్ మున్సిపల్ కేంద్రంలో స్వచ్ఛభారత్ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో చిత్రలేఖనం నిర్వహించాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముత్యాల చినుకుని మల్లేశం యాదవ్, దిండు భాస్కర్, ఊడుగు వెంకటేశం గౌడ్, కాసుల వెంకటేశం గౌడ్, కడారి ఐలయ్య, బత్తుల జనార్ధన్,చికూరి ప్రభాకర్, బుడ్డ సురేష్,తోకల సాయి, వరగంటి భాను, ప్రకాష్ గౌడ్,ఎల్లంకి పాండు, రమాకాంత్,జి. వేణు, శివప్రసాద్, పల్లె వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి, అంజిరెడ్డి,మల్లేశం, రాజశేఖర్,రమేష్, చెన్నబోయిన



శివప్రసాద్, కంచర్ల వెంకట్రెడ్డి, అమృతం,దశరథ, నేదునూరి,గణేష్, జట్ట ముత్యాలు, జగన్,భూత్ అధ్యక్షులు బొల్లముని శ్రీశైలం, సిలివేరు సురేష్, కడ్తాలా శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఈఎల్ వి ఫౌండేషన్



**గట్టుప్పల్ సెప్టెంబర్16( ప్రభాత సూర్య)** గట్టుప్పల్ మండల కేంద్రం లో కురుమతి బిక్షమయ్య గత సంవత్సరం క్రితం, బైక్ యాక్సిడెంట్ జరగడంతో తన కుటుంబం ఇబ్బందుల పాలు కావడంతో విషయం తెలుసుకున్న ఈఎల్వి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన వంతుగా సహాయం చేస్తూ హాస్పిటల్లో జరిగే వైద్యం మొత్తం తనదే అంటూ వారికి భరోసా ఇచ్చారు, ఫౌండేషన్ సభ్యులు వారికి బియ్యం పంపిణీ చేశారు,ఈ భవిష్యత్తులో ఏ ఆపద వొచ్చిన ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఈ ఎల్ వి ఫౌండేషన్ అండగా ఉంటుంది అని అన్నారు, కార్యక్రమంలో ఈఎల్వి ఫౌండేషన్ కన్వీనర్ అశోక్. కమిటీ మెంబర్లు మనోజ్, నాగరాజు, శేఖర్, అఖిల్, శంకర్ , తదితరులు పాల్గొన్నారు.

# ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవ వేడుకలు

**3 ఆకారంలో కూర్చుని అబ్బురపరిచిన విద్యార్థులు**

**పెబ్బేరు సెప్టెంబర్ 16 ప్రభాత సూర్య** పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామంలో జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా పరిషత్ హై స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16 వ తారీఖున అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం నిర్వహిస్తారని ఓజోన్ పొర క్షీణత తో వాతావరణం పై పడే ప్రభావం గురించి ప్రతి ఒక్కరూ తీసుకోవాల్సిన, సంరక్షణ చర్యలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు.



అనంతరం విద్యార్థులు ఓజోన్ ఫొర ఆకృతిలో కూర్చుని అబ్బురపరిచిన విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొనరు.

## రూ.3 కోట్లు ఇచ్చి జాబ్ తెచ్చుకున్నామా

**హైదరాబాద్ :** అప్పులు చేసి, తిండి తిప్పలు లేకుండా ఎంతో శ్రమించి పిల్లలను పోటీ పరీక్షలకు సిద్ధం చేసిన తమపై ఆరోపణలు చేయడం సరికాదని గ్రూప్ 1 విజేత తల్లిదండ్రులు సూచించారు. పిల్లలకు పెళ్లిళ్లు ఎప్పుడు చేస్తారు, వాళ్లు ఇంకా జాబ్ తెచ్చేకోలేదా, వాళ్లకు జాబ్ రాదా అని చుట్టుపక్కల వాళ్ల నుంచి సూటిపోటి మాటలు అవమానాలు ఎదుర్కొంటున్న పరిస్థితి మాది. కానీ ఇలాంటి తల్లిదండ్రులు నిజంగానే రూ.3 కోట్లు ఇచ్చి గ్రూప్ 1 ఉద్యోగాలు కొనుక్కున్నారా అని నిరూపించాలని డిమాండ్ చేశారు. తాము సైలెంట్ గా ఉంటే నిజంగానే ఉద్యోగాలు కొన్నారని ప్రచారం చేస్తారని మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతున్నట్లు చెప్పారు. హైదరాబాద్ సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో టీజీపీఎస్సీ గ్రూప్ 1 విజేతలుగా నిలిచిన ఓ విద్యార్థిని తండ్రి దాదా సలాం (గోదావరిఖని) మాట్లాడారు. ఒక్కసారి కోర్టుకు విషయం వెళ్తే దాని మీద మనం మాట్లాడటానికి వీలులేదు. న్యాయపరంగా పోరాటం చేయాలి. ఇప్పుడు సెలక్ట్ అయిన వాళ్లకు ఇంకా ఉద్యోగాలు రాలేదు. విజేతలుగా నిలిచిన అభ్యర్థుల జీవితాలు నాశనం చేయవద్దు అని ఓ అభ్యర్థి తండ్రి అభ్యర్థించారు. రాజకీయ నాయకులు ఉద్యోగాల విషయంలో రాజకీయాలు చేయడం తగదన్నారు. మంచి కోసం పాటుపడాలని, అనవసర విషయాలను దుష్ప్రచారం చేయకూడదని సూచించారు. ఈ పిల్లలు కూడా నేటికి నిరుద్యోగులేనని, వారు ఉద్యోగంలో చేరితేనే ప్రయోజకులు అయినట్లు భావించాలన్నారు.తన కుమార్తెకు 46వ ర్యాంకు వచ్చిందని, తనలాగ విద్యావంతులు అయిన తల్లిదండ్రులు ఉన్నవారికి గైడెన్స్ లభించిందన్నారు. ఉద్యోగాలు రాకపోవడంతో కొందరు అభ్యర్థులు, కొన్ని కోచింగ్ సెంటర్లలో జాబ్స్ రాకపోవడంతో వాళ్లు కూడా దుష్ప్రచారంలో భాగస్వాములు అవుతున్నారని ఆరోపించారు. రూ.3 కోట్లు ఇచ్చి గ్రూప్ 1 జాబ్ తెచ్చుకున్నామని నిరూపించాలి. మీరు ఎక్కడికి రావాలన్నా మేం వస్తాం. కానీ ఆరోపణలు చేసిన వాళ్లు తమ వ్యాఖ్యలకు కట్టుబడి నిరూపించాలని' డిమాండ్ చేశారు. తెలంగాణ గ్రూప్ 1 ఉద్యోగాల్లో రూ.1700 కోట్ల మేరకు స్కాం జరిగిందని ఆరోపిస్తున్న వాళ్లు.. నోటి మాటగా కాకుండా తమ ఆరోపణలను ఆధారాలుగా నిరూపించాలన్నారు. గ్రూప్ 1లో 159వ ర్యాంకర్ తండ్రి జంగారెడ్డి ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడారు. వారం రోజుల నుంచి గ్రూప్ 1 విజేతలపై దుష్ప్రచారం చేస్తున్నారు. రాజకీయాల్లోకి విద్యార్థులను, నిరుద్యోగ అభ్యర్థులను లాగొద్దని రాజకీయ నేతలకు సూచించారు. ఇక్కడున్న వారికి రూ.3 కోట్లకు ఎన్ని సున్నాలు ఉంటాయో తెలియదు. మా కుటుంబాల పరిస్థితి చూసి మాట్లాడాలన్నారు. కష్టపడి చదివి ఉద్యోగాలు తెచ్చుకున్న పిల్లలకు గ్రూప్ 1 జాబ్ రాకుండా అడ్డుకునే ప్రయత్నాలు సరికాదన్నారు.ఓ ర్యాంకర్ తల్లి మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు అన్యాయంగా ర్యాంకులు రావు. ఎంతో శ్రమించి, గంటల తరబడి చదివి ఎంతో త్యాగాలు చేసి వారు తమ కలను సాకారం చేసుకున్నారు. నలుగురు పోటీ చేస్తే ఒక్కరే విజయం సాధిస్తారు. ఓడిపోయిన ముగ్గురు రీ ఎలక్షన్ జరగాలని కోర్టులను ఆశ్రయిస్తే పరిస్థితి ఎలాం ఉంటుంది.

## ఈఎల్వి భాస్కరన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

**పానుగంటి క్రాంతి కుటుంబానికి నిత్యవసరం సరుకులు పంపిణీ**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 16( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పుట్టపాక గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు పానుగంటి క్రాంతి మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఈఎల్వి భాస్కరన్నా ఫౌండేషన్ ద్వారా ఇరుగు దిండ్ల ఆశోక్ చేతుల మీదుగా వారికి 75 కేజీల బియ్యం ఐదు కేజీల నూనె అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో కానీ, నియోజకవర్గంలో కానీ పేదవారికి ఆపద ఉంది అంటే అక్కడ ఈఎల్వి భాస్కరన్న ఫౌండేషన్ కచ్చితంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఈఎల్వి ఫౌండేషన్ సభ్యులు బండమీది కిరణ్ కుమార్, బండమీది రాజు,ఈదుల రాకేష్, శంకర్,సునీల్, భాస్కర్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాల సీజ్.....








**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లో నీ అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన రెండు అక్రమ నిర్మాణాలను శేరిలింగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. సర్కిల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ బీ, సీ బ్లాక్ లలో కొనసాగుతున్న సదరు అక్రమ నిర్మాణాలను డీసీ ప్రశాంతి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకట రమణ సిబ్బందితో కలిసి సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుమతులకు విరుద్ధంగా చేపట్టే నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టి టౌన్ ప్లానింగ్ అధికారులకు సహకరించాలన్నారు.

## విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**పెబ్బేరు సెప్టెంబర్ 16 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో. విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు వడ్ల శ్రీనివాసులు తెలిపారు. ఆయన మాట్లాడుతూ విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవము పురస్కరించుకొని తేదీ 17 9 2025 బుధవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో విశ్వకర్మ యజ్ఞ మహెూత్సవము జరుగును కావున పెబ్బేరు పట్టణ ప్రజలందరూ ఈ యొక్క పూజా కార్యక్రమంలో ఉదయం 8-00 గంటలకు విశ్వకర్మ పతాక ఆవిష్కరణ మధ్యాహ్నము 1-00 గంటకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగును కావున భక్తులు సకల లోకాలు సృష్టించిన విశ్వకర్మ భగవానుని పూజకార్యక్రమంలో పాల్గొని విరాట్ విశ్వకర్మ భగవానుని అనుగ్రహం పొందగలరని అని అన్నారు

## లారీని ఢీ కొట్టిన కారు



**పెబ్బేరు సెప్టెంబర్ 16 ప్రభాత సూర్య** పెబ్బేరు మండల కేంద్రంలో 44 రహదారిపై మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో హైదరాబాద్ కు చెందిన అనేపు శ్రీనివాసరావు వయసు 52 సంవత్సరాలు కుటుంబ సమేతంగా హైదరాబాదు నుండి బెంగళూరుకు వెళు తుండగా కారు నెంబర్. టీఎస్ జీరో సెవెన్ కే జీ 7317 కారులో పోతుండగా ముందు వెళ్తున్న లారీ నెంబర్ ఎన్ఎల్ 01 ఏఈ 5123 గల డ్రైవర్ ఫైజాన్ సడన్గా బ్రేక్ వేయడం వలన కారు కంట్రోల్ తప్పి లారీ వెనుక భాగంలో ఢీకొనడంతో కార్ డ్రైవర్ సతీష్ చంద్రకు. పక్కన కూర్చున్న యశ్వంత్ చంద్రకు తల కన్ను ముక్కు భాగాలలో రక్త గాయాలు అయినయి అని పెబ్బేరు ఎస్సై 2. దివ్య. తెలిపారు ఫిర్యాదు దారుడు తెలిపిన వివరాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ



**మర్రిగూడ సెప్టెంబర్ 16 (ప్రభాత సూర్య)** మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 88 మంది విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు 15 వేల విలువైన టై, బెల్టులను, ఐడి కార్డులను, పంపిణీ చేశారు ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ ఆదేశాల మేరకు మంగళవారం రోజు ఈ కార్యక్రమం ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కార్తీక్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు, దావత్ లచ్చిరాం, ఆదర్శ కమిటీ చైర్మన్, మల్లమ్మ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

# బిజినెస్

## 26 శాతం క్షీణించిన వాణిజ్య లోటు



దేశ ఎగుమతులు వరుసగా రెండో నెలా పుంజుకున్నాయి. సోమవారం ప్రభుత్వ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది ఆగస్టులో దేశ ఎగుమతులు 6.7 శాతం పెరిగి 35.1 బిలియన్ డాలర్ల(రూ. 3.09 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. అంతకుముందు జూలై నెలలో ఇవి 37.24 బిలియన్ డాలర్లు(రూ. 3.28 లక్షల కోట్లు) గా ఉన్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. దిగుమతులు 10.1 శాతం తగ్గి 61.6 బిలియన్ డాలర్ల(రూ. 5.43 లక్షల కోట్ల)కు చేరుకున్నాయి. దీంతో ఆగస్టులో భారత వాణిజ్య లోటు 26.5 బిలియన్ డాలర్లు(రూ. 2.34 లక్షల కోట్లు)గా ఉందని, అంతకుముందు నెలలో ఇది 27.35 బిలియన్ డాలర్లు(రూ. 2.41 లక్షల కోట్లు)గా నమోదైంది. గతేడాది ఆగస్టులో నమోదైన వాణిజ్య లోటు 35.64 బిలియన్ డాలర్ల(రూ. 3.14 లక్షల కోట్ల)తో పోలిస్తే ఈసారి 25.7 శాతం క్షీణించింది. భౌగోళిక రాజకీయ పరిణామాలు, ప్రపంచ వాణిజ్యంలో నెలకొన్న పాలసీ సవాళ్ల మధ్య భారత ఎగుమతులు మెరుగ్గా రాణించాయని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు.

## ఇకపై ఉబర్‌లో హెలికాప్టర్ బుకింగ్స్..! వచ్చే ఏడాది అందుబాటులోకి వచ్చే చాన్స్




ప్రముఖ దిగ్గజ టాక్సీ సేవలందించే యాప్ ఉబర్ లో కొత్త సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటి వరకు కారు, బైక్, ఆటో మాత్రమే బుక్ చేసుకునే అవకాశం ఉండేది.వీటితో పాటు యాప్‌లో హెలికాప్టర్ బుకింగ్స్ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. గతంలో ఈ సర్వీస్ కేవలం ఇటలీలో మాత్రమే అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం అత్యధిక జనాభా కలిగిన నగరాల్లో హెలికాప్టర్ రైడ్ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. ఉబర్‌లో కస్టమర్లకు హెలికాప్టర్ రైడ్‌లను అందించాలని యోచిస్తున్నామని శాన్ ఫ్రాన్సిస్కోకు చెందిన కంపెనీ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. దీని కోసం, ఉబర్ ఎలక్ట్రిక్ ఎయిర్ టాక్సీల తయారీ సంస్థ జాబీ ఏవియేషన్‌తో జతకట్టి వచ్చే ఏడాది (2026)లో సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిసింది. జోబీ బ్లేడ్ ఎయిర్ మొబిలిటీని %వి%125 మిలియన్ల ఒప్పందంలో భాగంగా ఈ విషయం చోటుచేసుకుంది. ఈ అంశంపై జాబీ వ్యవస్థాపకుడు, సీఈఓ అయిన జోబెన్ బెవిర్ట్ మాట్లాడుతూ.. ఉబర్ కస్టమర్లకు విమాన ప్రయాణాన్ని పరిచయం చేయడానికి తాము ఉత్సాహంగా ఉన్నామని వెల్లడించారు. జోబీ ప్రతినిధి సీబీఎస్ మనీవాచ్‌తో మాట్లాడుతూ.. రూట్లు, ధరల గురించి కంపెనీ ఇంకా ఖరారు చేయలేదని, అయితే విమానాశ్రయ కనెక్షన్లు వినియోగదారులకు ఆకర్షణీయంగా ఉంటాయని తెలిపారు.

# నట్టేట ముంచేస్తున్న 'స్టార్ హెల్త్'.. తీవ్ర ఆందోళనలో పాలసీదారులు

వైద్య ఖర్చులు పెరుగుతున్న ఈ రోజుల్లో ప్రజలు క్యాష్‌లెస్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలను ఎక్కువగా ఎంచుకుంటున్నారు. అత్యవసర సమయంలో ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఇన్సూరెన్స్ కంపెనీ నేరుగా హాస్పిటల్ బిల్లులు భరించే అవకాశం ఉండటంతో పాలసీదారులు ఆర్థిక భారం నుంచి తప్పించుకునే అవకాశం ఉందని భావించి వేలాది రూపాయలు చెల్లించి ఈ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటున్నారు.నెట్‌వర్క్ హాస్పిటల్స్‌లో తక్షణ చికిత్స పొందే సౌకర్యం, పేపర్‌వర్క్ తగ్గింపు, అనుకోని ఖర్చుల భయం లేకపోవడం, కుటుంబ ఆర్థిక స్థితి కాపాడుకోవడం వంటి కారణాల వల్లే వీటి డిమాండ్ రోజురోజుకీ పెరుగుతోంది. అయితే, ఇలాంటి వారి అవకాశాన్ని సొమ్ము చేసుకుంటున్న స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్.. పాలసీదారులకు మాత్రం సేవలు అందించడంలో పూర్తిగా వైఫల్యం చెందుతోంది. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీదారులు క్లెయిం చేసుకునే సమయంలో చికిత్సల ధరలను తగ్గించాలంటూ ఒత్తిడి చేయడం, డాక్టర్ల క్లినికల్ నిర్ణయాలపై అసంబద్ధమైన ప్రశ్నలతో పాటు నగదు రహిత క్లెయింలకు ఆమోదం తెలిపి తుది బిల్లులో అడ్డమైన కోతలు విధించడం వంటి చర్యలతో పాటు నగదు రహిత చికిత్సలను అకస్మాత్తుగా ఉపసంహరించుకోవడం చేస్తున్నట్లు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ పై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. దీంతో క్యాష్ లెస్ చికిత్స




కోసం స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న పాలసీదారులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ తీరు ఆది నుంచి ఇలాగే ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. స్టార్ హెల్త్ వ్యవహారంపై అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏ.హెచ్.పీ.ఐ) ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. . ఈ సంస్థను నమ్మి హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకున్న అనేకమంది పాలసీదారులను మోసం చేస్తోందని ఏ.హెచ్.పీ.ఐ ఆరోపించింది. దీంతో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ విధానాలపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని వైద్యవర్గాలు కోరుతున్నాయి. అనేక మంది పాలసీదారులు సైతం ఈ సంస్థ తీరుపై ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే స్టార్ ప్రతినిధులకు ఫోన్ చేసి తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. వెంటనే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్రమ పద్ధతులను అవలంబిస్తోందని ఆరోపిస్తూ.. సంస్థకు సంబంధించిన క్యాష్ లెస్ సేవలను అసోసియేషన్ ఆఫ్ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇండియా (ఏ.హెచ్.పీ.ఐ) రద్దు చేసే అవకాశం ఉంది. ఇదే విషయంపై ఆసుపత్రుల సంఘం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. 15,000కు పైగా ఆసుపత్రులకు ప్రాతినిధ్యం వహించే ఏ.హెచ్.పీ.ఐ.. స్టార్ హెల్త్ సంస్థతో సెప్టెంబర్ 22లోగా ఒక ఒప్పందం కుదరకపోతే, ఆ రోజు నుంచి పూర్తిగా స్టార్ హెల్త్ పాలసీదారులకు క్యాష్ లెస్ సేవలను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. గతంలో, బజాజ్ అలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థలు కూడా ఏ.హెచ్.పీ.ఐతో ఇలాంటి సమస్యలను ఎదుర్కొన్నాయి. అయితే చర్చల ద్వారా ఆ సమస్యలను పరిష్కరించుకున్నాయి. కానీ స్టార్ హెల్త్ తీరు మాత్రం సక్రమంగా లేదని ఏ.హెచ్.పీ.ఐ భావిస్తోంది. రోగులకు సరైన సేవలు అందించేందుకు ఆసుపత్రులు తమ వంతు ప్రయత్నం చేస్తూనే ఉంటాయని... కానీ స్టార్ హెల్త్ లాంటి సంస్థల తీరు వల్ల రోగులు, ఆసుపత్రులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతోందని ఏ.హెచ్.పీ.ఐ చెబుతోంది.

## స్వల్ప నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లలో ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న లాభాలకు సోమవారం బ్రేక్ పడింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశం జరగనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండటంతో ప్రధాన సూచీలు స్వల్ప నష్టాలతో ఫ్లాట్‌గా ముగిశాయి. అయితే, జీఎస్టీ సంస్కరణల కారణంగా దేశీయ వినియోగం బలంగా ఉండటంతో మార్కెట్లు పెద్దగా పడిపోకుండా నిలదొక్కుకున్నాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 118.96 పాయింట్లు నష్టపోయి 81,785.74 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 44.80 పాయింట్ల నష్టంతో 25,069.20 వద్ద ముగిసింది. యూఎస్ ఫెడ్ సమావేశంపై అనిశ్చితి, ఐటీ షేర్లలో లాభాల స్వీకరణ ఈ నష్టాలకు ప్రధాన కారణాలుగా మార్కెట్ విశ్లేషకులు తెలిపారు. అయితే, దేశీయంగా బలమైన వినియోగం, వాణిజ్య ఒప్పందాలపై ఆశలు, రాబోయే ఆర్థిక సంవత్సరంలో కంపెనీల ఆదాయాలు మెరుగుపడతాయన్న అంచనాలు మార్కెట్‌కు మద్దతుగా నిలిచాయి. సెన్సెక్స్ స్టాక్స్‌లో ఏషియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా వంటి షేర్లు నష్టాల్లో ముగిశాయి. బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్ టీ వంటివి స్వల్ప లాభాలను నమోదు చేశాయి. రంగాల వారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ, ఎఫ్ఎంసీజీ, ఆటో సూచీలు నష్టపోయాయి. మరోవైపు, నిఫ్టీ బ్యాంక్, నిఫ్టీ ఫిన్ సర్వీసెస్ స్వల్ప లాభాలతో ముగిశాయి. ప్రధాన సూచీలు ఫ్లాట్‌గా ఉన్నప్పటికీ, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు లాభపడ్డాయి. మార్కెట్ పడిపోయినప్పుడు కొనుగోలు చేయడం మంచి వ్యూహమని నిపుణులు సూచిస్తున్నారు.

## పబ్లిక్ ఇష్యూ యోచనలో మెడికవర్ హాస్పిటల్

వచ్చే ఏడాది తమ సంస్థను ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు తెచ్చే యోచనలో ఉన్నామని మెడికవర్ హాస్పిటల్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) అనిల్ కృష్ణ వెల్లడించారు. సంస్థ వ్యాల్యుయేషన్ ఒక బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8800) ఉండొచ్చని అంచనా వేస్తున్నామన్నారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనిల్ కృష్ణ మాట్లాడుతూ.. సంస్థ విస్తరణ ప్రణాళికలను ప్రకటించారు. ప్రస్తుతం తమకు 23 హాస్పిటల్స్ ఉన్నాయని.. మంగళవారం సికింద్రాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించడం ద్వారా 24కు చేరనున్నాయని వెల్లడించారు. దీన్ని 100 కోట్ల పెట్టుబడితో.. 300 పడకలతో అందుబాలోకి తెచ్చామన్నారు. దీంతో మొత్తం పడకలు 5800కి చేరనున్నాయని చెప్పారు. త్వరలోనే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ కోకాపేటలో మరో హాస్పిటల్ అందుబాటులోకి రానుందన్నారు. తమ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో కార్యకలాపాలను కలిగి ఉందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.1850 కోట్ల టర్నోవర్ నమోదు చేశామని చెప్పారు.

# మరోసారి అగ్రపీఠాన్ని అధిరోహించిన టీమిండియా స్టార్ ప్లేయర్

భారత స్టార్ మహిళా క్రికెటర్ స్మృతి మంధన ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ స్థానానికి చేరింది. గత వారం ర్యాంకింగ్స్‌లో రెండో స్థానంలో ఉండిన మంధన.. తాజాగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో రాణించి (58 బంతుల్లో 63బీ 6 ఫోర్లు, 2 సిక్సర్లు) 7 అదనపు రేటింగ్ పాయింట్లను సాధించింది. తద్వారా తన పాయింట్ల సంఖ్యను 735కు పెంచుకుని టాప్ ర్యాంక్‌కు చేరింది. ఈ క్రమంలో ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్‌ను కిందకు దించి, కెరీర్‌లో నాలుగో సారి అగ్రపీఠాన్ని అధిరోహించింది. 2019లో తొలిసారి టాప్ ర్యాంక్‌ను కైవసం చేసుకున్న మంధన.. ఈ ఏడాది జూన్, జులైల్లో కూడా స్వల్ప కాలం నంబర్ వన్ వన్డే బ్యాటర్‌గా కొనసాగింది. ప్రస్తుతం మంధనకు రెండో స్థానంలో ఉన్న బ్రంట్‌కు కేవలం నాలుగు రేటింగ్ పాయింట్ల వ్యత్యాసం మాత్రమే ఉంది. ఈ వారం ఆసీస్‌తో జరుగబోయే మరో రెండు వన్డేల్లో మంధన ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే.. రేటింగ్ పాయింట్లను మరింత మెరుగుపర్చుకుని అగ్రస్థానాన్ని పటిష్ఠం చేసుకునే అవకాశం ఉంది. మంధన కీలక సమయంలో నంబర్ వన్ స్థానానికి




ఎగబాకింది. ఈ నెలాఖరు నుంచి (సెప్టెంబర్ 30) భారత్, శ్రీలంకల్లో వన్డే ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇలాంటి తరుణంలో నంబర్ వన్ స్థానానికి ఎగబాకడం ఆమెకు మానసిక స్థైర్యాన్ని ఇస్తుంది. తాజా ర్యాంకింగ్స్‌లో మంధనతో పాటు మరో ఇద్దరు భారత బ్యాటర్లు కూడా లబ్ది పొందారు. ప్రతీక రావల్ నాలుగు స్థానాలు మెరుగుపర్చుకుని 42వ స్థానానికి.. హర్లీన్ డియోల్ 5 స్థానాలు మెరుగుపర్చుకుని 43వ స్థానానికి ఎగబాకారు. మిగతా భారత బ్యాటర్లలో హర్మన్‌ప్రీత్ 12వ స్థానంలో.. జెమీమా రోడ్రిగ్రెజ్ 15 స్థానంలో, దీప్తి శర్మ 24వ స్థానంలో, రిచా ఘోష్ 37 స్థానంలో ఉన్నారు. బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికొస్తే.. ఇంగ్లండ్‌కు చెందిన సోఫీ ఎక్లెస్టోన్ టాప్ ర్యాంక్‌లో కొనసాగుతుండగా.. భారత స్పిన్నర్ స్నేహ్ రాణా ఐదు స్థానాలు మెరుగుపర్చుకుని 16వ స్థానానికి ఎగబాకింది. మరో భారత బౌలర్ దీప్తి శర్మ 3 స్థానాలు దిగజారి 7వ ర్యాంక్‌ను పడిపోయింది. మిగతా భారత బౌలర్లలో రేణక సింగ్ ఠాకూర్ 26, క్రాంతి గౌడ్ 62, అరుంధతి రెడ్డి 65, పూజా వస్త్రాకర్ 77, శ్రీ చరణి 83, ప్రియా మిశ్రా 85, టైటాస్ సాధు 91, సైమా ఠాకోర్ 96 స్థానాల్లో ఉన్నారు. ఆల్‌రౌండర్ల విషయానికొస్తే.. ఆస్ట్రేలియాకు చెందిన యాష్ గార్డ్‌నర్ టాప్ ప్లేస్‌ను నిలబెట్టుకోగా.. హేలీ మాథ్యూస్, మారిజన్ కాప్ టాప్-3లో ఉన్నారు. భారత స్టార్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ 4వ స్థానంలో ఉంది.

## భారత గడ్డపై తొలి మ్యాచ్‌లోనే శతక్కొట్టిన ఆస్ట్రేలియా యువ సంచలనం?

ఆస్ట్రేలియా యువ సంచలనం సామ్ కొన్‌స్టాస్ భారత గడ్డపై తన తొలి మ్యాచ్‌లోనే మెరుపు సెంచరీతో కదంతొక్కాడు. 19 ఏళ్ల ఈ ఆసీస్ యువ ఓపెనర్ ప్రస్తుతం ఆస్ట్రేలియా-ఏ జట్టులో భాగంగా భారత్‌లో పర్యటిస్తున్నాడు. లక్నోలోని ఎకానా స్టేడియంలో భారత-ఏ జట్టుతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో 122 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. తనుశ్ కోటియన్ బౌలింగ్‌లో భారీ సిక్సర్ బాది మూడంకెల మార్కును తాకాడు. మొత్తంగా 126 బంతులు ఎదుర్కొని 10 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో 101 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. కొన్‌స్టాస్‌కు జతగా మరో ఓపెనర్ క్యాంప్‌బెల్ కెల్లావే (88) కూడా సెంచరీని సమీపించాడు. కెల్లావే 73 పరుగుల వద్ద ఉండగా.. 56 పరుగుల వద్ద ఉండిన కొన్‌స్టాస్ వేగంగా సెంచరీ పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా-ఏ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తుంది. తొలి రోజు టీ విరామం సమయానికి ఆసీస్-ఏ స్కోర్ 198/0గా ఉంది. భారత బౌలర్లు 37 ఓవర్ల పాటు బౌలింగ్ చేసినా ఒక్క వికెట్‌ను కూడా పడగొట్టలేకపోయారు. టీమిండియాకు ఆడిన అనుభవం ఉన్న బౌలర్లు ప్రసిద్ద్ కృష్ణ, ఖలీల్ అహ్మద్ కూడా ఈ మ్యాచ్‌లో ఏమాత్రం ప్రభావం చూపలేకపోయారు. తనుశ్ కోటియన్, హర్ష్ దూబే భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఫాస్ట్ బౌలర్ గుర్నూర్ బ్రార్ ఒక్కడే ఆసీస్-ఏ ఓపెనర్లను కాస్త నిలువరించగలిగాడు. ఈ మ్యాచ్‌లో ఆసీస్-ఏ జట్టుకు నాథన్ మెక్‌స్వీని కెప్టెన్‌గా




వ్యవహరిస్తుండగా.. కొన్‌స్టాస్, జోష్ ఫిలిప్, కూపర్ కన్నోలీ, జేవియర్ బార్ట్‌లెట్, టాడ్ మర్ఫీ లాంటి గుర్తించదగ్గ ఆటగాళ్లు తుది జట్టులో ఉన్నారు. భారత-ఏ జట్టు విషయానికొస్తే.. కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ వ్యవహరిస్తున్నాడు. అభిమన్యు ఈశ్వరన్, సాయి సుదర్శన్, ఎన్ జగదీషన్, దేవ్‌దత్ పడిక్కల్, ధృవ్ జురెల్, తనుశ్ కోటియన్, హర్ష్ దూబే, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, గుర్నూర్ బ్రార్ తుది జట్టులో ఉన్నారు. ఆస్ట్రేలియా-ఏ జట్టు రెండు అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లు (నాలుగు రోజుల మ్యాచ్‌లు), మూడు అనధికారిక వన్డేల కోసం భారత్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా ఇవాళే? తొలి టెస్ట్ మొదలైంది. రెండో టెస్ట్ కూడా ఎకానా స్టేడియంలోనే సెప్టెంబర్ 23-26 మధ్యలో జరుగతుంది. ఆతర్వాత సెప్టెంబర్ 30, అక్టోబర్ 3, 5 తేదీల్లో కాన్పూర్‌లో వన్డేలు జరుగుతాయి. ఈ సిరీస్‌ల కోసం భారత-ఏ జట్లను ఇదివరకే ప్రకటించారు.

# స్పోర్ట్స్

## ఆనవాయితీకి మంగళం.. ఈసారి జనవరిలోనే డబ్ల్యూపీఎల్ సందడి..?





మహిళా క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించిన మహిళల ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ రాబోతోంది. వచ్చే ఏడాది ఆరంభంలో ఈ మెగా టోర్నీ జరుగనుంది. జనవరి మొదటి వారంలో డబ్ల్యూపీఎల్ సందడి మొదలవుతుందని నిర్వాహకులు చెబుతున్నారు. జనవరి 6 మంగళవారం లేదంటే 8వ తేదీ గురువారంజ.. ఈ రెండింటిలో ఒక తేదీన నాలుగో సీజన్ షురూ కానుందని సమాచారం. అయితే.. గత మూడు పర్యాయాలు ఫిబ్రవరి %-% మార్చి మధ్యలో ఈ టోర్నమెంట్ నిర్వహించారు. మరి ఇప్పుడు ఉన్నట్టుండి ఆనవాయితీకి మంగళం పాడడానికి ఓ కారణముంది. అదేంటంటే.. గత మూడు సీజన్లుగా మహిళల ప్రీమియర్ లీగ్ అభిమానులను అలరిస్తూ వస్తోంది. దాంతో, నాలుగో సీజన్ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. అయితే.. వచ్చే ఏడాది వేసవిలో టీ20 ప్రపంచ కప్ పోటీలకు భారత్ ఆతిథ్యమిస్తోంది. సో.. ప్రపంచ కప్ మ్యాచ్‌లతో క్లాష్ లేకుండా చూడాలని డబ్ల్యూపీఎల్ షెడ్యూల్‌ను ముందుకు జరిపారు నిర్వాహకులు. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న పొట్టి ప్రపంచ కప్ మార్చిలో మొదలవ్వనుంది.

**కొత్త ఛాంపియన్‌ను చూస్తామా..!**

డబ్ల్యూపీఎల్ ఆరంభం సీజన్ నుంచి ఐదు జట్లు మాత్రమే పోటీపడుతున్నాయి. ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, యూపీ వారియర్స్, గుజరాత్ జెయింట్స్.. ఈ ఫ్రాంచైజీలే ఈసారి కూడా టైటిల్ కోసం పోటీపడనున్నాయి. మరో విషయం ఏంటంటే.. నాలుగో సీజన్ ఆరంభానికి ముందు నవంబర్‌లో వేలం పూర్తి చేసేందుకు సన్నాహకాలు చేస్తున్నారు నిర్వాహకులు. గత సీజన్ విజేత ఆర్సీబీ డిఫెండింగ్ ఛాంపియన్‌గా టోర్నమెంట్ బరిలోకి దిగనుంది. తొలి రెండు సీజన్లలో హర్మన్‌ప్రీత్ కౌర్ సారత్యంలోని ముంబై ఛాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే. దాంతో.. నాలుగో సీజన్‌లో కొత్త విజేతగా కప్‌ను ముద్దాడేందుకు ఢిల్లీ, యూపీ, గుజరాత్ జట్లు పక్కా ప్రణాళికలు రచిస్తున్నాయి.

## పెద్ది ‘రామ్ చరణ్’ తల్లిగా సీనియర్ నటి

రామ్ చరణ్ పెద్ది సినిమా షూటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ మూవీగా దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. రీసెంట్‌గా బెంగళూరులో చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇప్పుడు హైదరాబాద్‌లోనే చిత్రీకరణ జరుగుతుంది. అయితే, ఈ మూవలో రామ్ చరణ్ తల్లి పాత్రలో సీనియర్ నటి ఎంపిక అయ్యారని తెలుస్తోంది. ఈ మేరకు సోషల్‌మీడియాలో భారీగానే వార్తలు వస్తున్నాయి. దాదాపు ఆమె పేరు ఫైనల్ అయిందని త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం. పెద్దిలో పవర్‌ఫుల్ పాత్రలో రామ్ చరణ్ నటిస్తున్నారు. అంతే రేంజ్‌లో ఆయన తల్లి పాత్ర కూడా ఉండనుందట. అందుకే ఈ సినిమా కోసం సీనియర్ నటి విజి చంద్రశేఖర్‌ను తీసుకున్నారట. ఆమె ఇప్పటికే అఖండ సినిమాలో బాలకృష్ణకు తల్లిగా నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ఎక్కువగా తమిళ, కన్నడ సినిమాలు, సీరియల్స్‌లలో నటించి గుర్తింపు తెచ్చుకున్నారు. 1981లో రజనీకాంత్ సినిమాతో పరిశ్రమలోకి అడుగుపెట్టారు. ఆమె విజయవాడలో జన్మించినప్పటికీ చెన్నైలో పెరిగారు. సీనియర్ నటి సరితకు విజి చంద్రశేఖర్ సోదరి అనే విషయం తెలిసిందే. మరో చరిత్ర, ఇది కథ కాదు, కోకిల వంటి చిత్రాలతో హీరోయిన్‌గా సరిత నటించారు. ఇప్పుడు పెద్ది సినిమాలో రామ్ చరణ్‌కు తల్లి పాత్రలో విజి చంద్రశేఖర్ నటిస్తుందని టాక్ రావడంతో సరైన ఎంపిక అంటూ ఫ్యాన్స్ కూడా కామెంట్లు చేస్తున్నారు. పెద్ది సినిమా వచ్చే ఏడాది మార్చి 27న విడుదల కానుంది. ఇందులో రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. కన్నడ నటుడు శివరాజ్ కుమార్‌తోపాటు, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు ఈ మూవీని నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి.

## కర్ణాటకలో సినిమా టికెట్ ధరల వివాదం.. కోర్టుకెక్కిన ‘కాంతర’ నిర్మాతలు

సినిమా టికెట్ ధరల విషయంలో కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ‘కాంతార’(హొంబలే ఫిలింస్) సినిమా నిర్మాతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సినిమా టికెట్ ధరలపై పరిమితిని విధిస్తూ.. కర్ణాటక ప్రభుత్వం ఇటీవల కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇకపై రాష్ట్రంలోని అన్ని థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో సినిమా టికెట్ ధర గరిష్టంగా రూ.200గా మాత్రమే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి రానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ‘కాంతార’ సినిమా నిర్మాతలు కోర్టుకెక్కినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం నిర్ణయించిన కొత్త నిబంధనల వలన పెద్ద బడ్జెట్ సినిమాలతో పాటు, మల్టీప్లెక్స్‌లలో అధిక ధరలు ఉండే సినిమాలను విడుదల చేయడం కష్టమవుతుందని దానివల్ల ఆదాయం తగ్గి మొత్తం సినీ పరిశ్రమపై చెడు ప్రభావం పడుతుందని హొంబలే ఫిల్మ్స్ వాదిస్తోంది. ఈ నిర్ణయం వల్ల సినిమా బాగా నడుస్తున్నప్పటికీ, భారీ చిత్రాలను నిర్మించడం లాభదాయకంగా ఉండదని ఆ సంస్థ పేర్కొంది. అయితే ఈ కేసుపై విచారణ సెప్టెంబర్ 16న కర్ణాటక హైకోర్టులో జరగనుంది. కాగా.. కోర్టు తీర్పు ఈ వివాదాన్ని ఏ మలుపు తిప్పుతుందో వేచి చూడాలి. మరోవైపు కాంతార చాప్టర్ 1 చిత్రం మరికొన్ని రోజుల్లో విడుదల కాబోతుంది. దాదాపు రూ.400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమాను ఇప్పుడు విడుదల చేస్తే.. తక్కువ టికెట్ ధరలతో సినిమాకు ఆశించిన స్థాయిలో కలెక్షన్లు రావని చిత్రబృందం భావిస్తుంది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వంటి కొన్ని వర్గాలు స్వాగతించగా, మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వంటి వర్గాలు తమ ఆదాయంపై ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



## ‘కిష్కింధపురి’పై చిరంజీవి ప్రశంసలు.. హారర్‌తో పాటు మంచి సందేశం ఉందన్న చిరు

యువ కథానాయకుడు బెల్లంకొండ శ్రీనివాస్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం ‘కిష్కింధపురి’ ఈ సినిమాకు కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది. హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే తాజాగా ఈ సినిమాను చూసిన అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి సినిమాపై ప్రశంసలు కురిపించాడు. మన శంకర వరప్రసాద్ గారు చిత్ర నిర్మాత సాహు గారపాటి నిర్మాణంలో వచ్చిన మరో చిత్రం కిష్కింధపురి. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా చూసిన నాకు చిత్రయూనిట్ అంతా కలిసి మంచి ప్రయత్నం చేశారు అనిపించింది. ఈ చిత్రం ఇంతటి విజయం సాధించినందుకు చిత్రబృందానికి నా శుభాకాంక్షలు. సాధారణంగా హారర్ సినిమాలంటే భయంని ఎలివేట్ చేస్తూ.. దెయ్యం కథ చెప్పడం జరుగుతుంది. కానీ కిష్కింధపురిలో హారర్‌తో పాటు మంచి సైకాలాజికల్ పాయింట్‌ని జత చేసి చెప్పడం చాలా బాగుంది. శారీకర వైకల్యం కంటే మానసిక వైకల్యం చాలా ప్రమాదకరమని మేకర్స్ చక్కని సందేశం ఇచ్చారు. ఈ సినిమాను ఇంత బాగా తెరకెక్కించిన దర్శకుడు కౌశిక్‌ని అభినందిచక తప్పదు. ఈ చిత్రం ద్వారా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే అనుపమ కూడా మంచి విజయాన్ని అందుకుంది. సంగీత దర్శకుడు చైతన్య మంచి పనితనం చూపించాడు. మొత్తంగా ప్రేక్షకులకు మంచి సినిమాను అందించిన నిర్మాత సాహు గారపాటికి కృతజ్ఞతలు.. ప్రస్తుతం థియేటర్‌లో ఆడుతున్న ఈ సినిమాను మీరు మిస్ అవ్వకండంటూ చిరు చెప్పుకోచ్చాడు.







## మోహన్‌లాల్ ‘వృషభ’ ఫస్ట్ లుక్ విడుదల.. టీజర్ వచ్చేది అప్పుడే

మలయాళ సూపర్ స్టార్ మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం ‘వృషభ’. ఈ సినిమాకు నంద కిషోర్ దర్శకత్వం వహిస్తుండగా.. కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్స్, అభిషేక్ ఎస్. వ్యాస్ స్టూడియోస్, ఆశీర్వాద్ సినిమాస్ సమర్పిస్తున్నాయి. శోభా కపూర్, ఏక్తా ఆర్. కపూర్, సి.కె. పద్మకుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్. వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జుహి పరేఖ్ మెహతా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియాగా రాబోతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయడంతో పాటు టీజర్ అప్‌డేట్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమా టీజర్‌ను సెప్టెంబర్ 18న విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సినిమా కథ పురాణాల నేపథ్యంలో, తండ్రీకొడుకుల మధ్య సాగే భావోద్వేగపూరిత పోరాటంగా ఉండబోతుందని తెలుస్తోంది. ఈ చిత్రంలో మోహన్‌లాల్ యోధుడి పాత్రలో కనిపించనున్నారు. నంద కిషోర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం తెలుగు, మలయాళ భాషల్లో ఏకకాలంలో నిర్మిస్తున్నారు.

## రెబల్ స్టార్ రాజాసాబ్... మిరాయ్‌ని మరిపిస్తాడా?

ఓ వైపు పెద్ద పెద్ద హీరోల భారీ బడ్జెట్, భారీ తారాగణంతో వస్తున్న చిత్రాలు ఊరించి ఊరించి ఉస్సురుమనిపిస్తున్నాయి. మరోవైపు ప్రేక్షకుల్లో పెద్దగా ఫాలోయింగ్ లేని స్టార్స్ సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేసేస్తున్నాయి. అది మరీ వింత కాకపోయినా ఈ మధ్య తరచుగా జరుగుతుండడమే గమనార్హం. మరీ ముఖ్యంగా బలమైన నెట్ వర్క్,సమర్థులైన సాంకేతిక నిపుణులు పనిచేసిన భారీ చిత్రాల్లో గ్రాఫిక్స్ ప్రేక్షకులను ఏ మాత్రం ఆకట్టుకోలేక అప్రతిష్ట పాలవుతున్నాయి. ఇటీవల విడుదలైన విశ్వంభర టీజర్ గానీ, హరి హర వీరమల్లు, కన్నప్ప లాంటి సినిమాలే దీనికి నిదర్శనం. అదే సమయంలో చిన్న చిత్రాల్లోని గ్రాఫిక్స్ కళ్లప్పగించేలా చేస్తూ సినిమాని బ్లాక్ బస్టర్‌గా మారుస్తున్నాయి. అలాంటి సినిమాల జాబితాలో ఇప్పుడు మిరాయ్ కూడా జేరింది. విడుదలైన రోజు నుంచి మిరాయ్ బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లతో పాటు సమీక్షలు కూడా సాధిస్తోంది. ఈ చిత్రం బృందంలో సాంకేతికత పాత్ర భారీగా ప్రశంసలు అందుకుంటోంది. అత్యంత ఆశ్చర్యకరంగా, హాలీవుడ్‌లోని అంతర్జాతీయ విఎఫ్ఎక్స్ కంపెనీలతో సమానమైన అవుట్‌పుట్‌ను మిరాయ్ బృందం అందించగలిగింది. మరో షాకింగ్ విషయం ఏమిటంటే... ఇదంతా హైదరాబాద్‌లోనే స్థానికంగా పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నియమించిన టీమ్ ఈ అద్భుతమైన ఆవిష్కరణను అందించడం. ట్రైలర్ విడుదలైనప్పుడే వీక్షకులు అందరూ అవుట్‌పుట్‌కి ఆశ్చర్యపోయారు నేడు, సినిమా థియేటర్లలో ఇంటర్వెల్ ముందు పక్షి ఎపిసోడ్, ట్రైన్ ఎపిసోడ్, రాముడి సీన్లు...తెరపైన ఆవిష్కృతమవుతుంటే.. ప్రేక్షకులు ఆ అద్భుతమైన గ్రాఫిక్స్ పనితీరుని కళ్లప్పగించి చూస్తుండటం కనిపిస్తోంది. ఇటీవల అనేక భారీ బడ్జెట్ చిత్రాలు పరిశ్రమలలోని టాప్ కంపెనీల నుంచి కూడా నమ్మదగిన విఎఫ్ఎక్స్ అవుట్‌పుట్‌ను పొందడంలో తరచుగా విఫలమవుతున్న పరిస్థితిలో హైదరాబాద్‌లోని సాంకేతిక నిపుణులే దీనిని సాధించగలగడం మరింత ఆశ్చర్యానందాలను కలిగిస్తోంది. విఎఫ్ఎక్స్ వర్క్ లో ఎటువంటి అస్పష్టత రాకుండా కూడా చిత్రబృందం చాలా రకాల జాగ్రత్తలు తీసుకున్నారు, పరిమిత వనరులతోనే టీమ్ మిరాయ్ ఈ అద్భుతమైన అవుట్‌పుట్‌ను సాధించడం గమనార్హం. ఈ సినిమా సాధించిన అనూహ్య విజయం రాబోయే మరో అగ్రహీరో ప్రభాస్ భారీ చిత్రం రాజా సాబ్‌ను చర్చనీయాంశంగా మారుస్తోంది. ఎందుకంటే పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న రాజాసాబ్ కూడా మిరాయ్ ను అందించిన అదే ప్రొడక్షన్ హౌస్ నుంచి రానుంది. రెబల్ స్టార్ అభిమానులు ఈ చిత్రానికి కూడా అదే రకమైన అవుట్‌పుట్ ను ఊహిస్తున్నారు. దాంతో ఆ చిత్రంపై ఉన్న అంచనాలు మరింత పెరిగి ఒక్కసారిగా తారాస్థాయికి చేరుకున్నాయి. రాజా సాబ్ ఒక హర్రర్ డ్రామా, దీనిని చాలా వరకూ సెట్‌లోనే చిత్రీకరించారు దాంతో విఎఫ్ఎక్స్ వర్క్ చాలా అవసరమైంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.